




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

ఆదివారం 7, సెప్టెంబర్, 2025






## జర్నలిస్టులు ప్రజలకు, ప్రభుత్వానికి

# వారధిగా పనిచేయాలి

- వృత్తి నైపుణ్యాన్ని పెంచుకుంటేనే పాత్రికేయరంగంలో గుర్తింపు
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని
- ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఘనంగా జర్నలిస్టు డే వేడుకలు









**కొత్తగూడెం ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్) –** జర్నలిస్టులు ప్రజలకు, ప్రభుత్వానికి వారదులుగా పనిచేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. శనివారం జర్నలిస్టు డే ను పురస్కరించుకుని శనివారం క్యాంపు కార్యాలయంలో జర్నలిస్టు డే వేడుకలు నిర్వహించారు. దీనిలో భాగంగా ఎమ్మెల్యే కూనంనేని, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషాతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ క్రమంలో సూర్య పేపర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్, స్టాపర్, పట్టణ, మండల జర్నలిస్టులను శాలువాలు కప్పి సత్కరించారు. అనంతరం కూనంనేని మాట్లాడుతూ జర్నలిస్టు వృత్తి ఎంతో విలువలతో కూడినదని, సమసమాజ స్థాపన కోసం జర్నలిస్టులు అనునిత్యం కృషి చేయాలన్నారు. ప్రభుత్వ పరిపాలనలో లోటుపాట్లు జరిగినప్పుడు,అధికారులు అవినీతి అక్రమాలకు పాల్పడినప్పుడు, దోపిడీ పెరిగిపోయినప్పుడు

వివరాలు 2లో..





# వెళ్లి రా తండ్రి..

# మళ్లి రా గణేశుడా..

### కనుల పండుగగా సాగిన గణపతి శోభాయాత్ర...

**భద్రాచలం ఆర్ సి సూర్యా (మేజర్ న్యూస్ ) :** భద్రాద్రిలో గణపతి శోభ యాత్ర కనుల పండుగ సాగింది... భక్తి, శ్రద్ధలతో పూజలందుకున్న గణనాథులను గంగమ్మ డికి తరలించారు.. భద్రాచలం గోదావరి తీరంలో వినాయక విగ్రహాలుమొదలుకాగా రెండు, మూడు రోజులుగా ఇతర ప్రాంతాల నుండి కూడా భక్తులు వినాయక విగ్రహాలను తీసుకొస్తున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా తోపాటు సమీప జిల్లాల నుంచి కూడా పెద్ద ఎత్తున వినాయక ప్రతిమలను తీసుకొస్తున్న నేపథ్యంలో పోలీసు, ఇరిగేషన్, రెవెన్యూ, విద్యుత్ అధికారులు అన్నిఏర్పాట్లు చేశారు.

వివరాలు 2లో..





# వైభవోపేతంగా గణేష్ శోభాయాత్ర

### రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

- వినాయక నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు
- గణేష్ శోభాయాత్రను ప్రారంభించిన మంత్రి తుమ్మల

**ఖమ్మం, సూర్యా (మేజర్ న్యూస్ ) :** ఖమ్మం నగరంలో వినాయక నిమజ్జనం సందర్భంగా గణేష్ శోభాయాత్రను రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లతో కలిసి గాంధీ చౌక్ వద్ద ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ ఖమ్మం నగరంలో గణేష్ శోభాయాత్ర వైభవంగా నిర్వహించాలని, 9 రోజుల పాటు భక్తితో నవరాత్రి ఉత్సవాలను చేశామని అన్నారు. గణేష్ శోభా యాత్ర వైభవంగా జరిగేందుకు జిల్లా కలెక్టర్ పోలీస్ కమీషనర్, మేయర్, మున్సిపల్ కమీషనర్ ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామని అన్నారు.

వివరాలు 2లో...



పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిపుష్టికి చర్యలు : జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

7లో

కట్టుదిట్టమైన భద్రత మధ్య ప్రశాంతంగా గణేష్ నిమజ్జనం : పోలీస్ కమిషనర్ సునీల్ దత్

5లో







గణేష్ నిమజ్జనం పురస్కారించుకొని పోలీస్ కమిషనర్ సునీల్ దత్, నిష్ఠాశర్మ కుటుంబ సమేతంగా ప్రకాష్ నగర్ మున్నేరు ఘాట్ వద్ద గణనాధుడి విగ్రహాన్ని నిమజ్జనం చేశారు. అనంతరం నిమజ్జనం తిలకించారు.

సూర్య www.suryaa.com

ఆదివారం 7, సెప్టెంబర్, 2025

# జర్నలిస్టులు ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా పనిచేయాలి



మొదటి పేజీ తరువాయి

జర్నలిస్టులు వాటిపై అక్షర యుద్ధం చేయాలని, వ్యవస్థను, వ్యక్తులను గాడిలో పెట్టేందుకు కృషి చేయాలన్నారు. మారుతున్న కాలనుగునంగా జర్నలిస్టు వృత్తిలో అనేక మార్పులు చోటు చేసుకున్నాయని, వృత్తి నియమాలను పాటిస్తూ విషయ పరిజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు పెంచుకుంటూ నైపుణ్యతను ప్రదర్శించాలన్నారు. కొత్తగూడెం నియోజకవర్గాభివృద్ధికి ప్రభుత్వాన్ని ఒప్పించి పెద్ద ఎత్తున నిధులు తెస్తున్నామని, వివిధ అభివృద్ధి పథకాలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. మరింత అభివృద్ధి చేసుకునేందుకు ప్రతీ అంశంపై దృష్టి సారించామని, నియోజకవర్గాభివృద్ధికి జర్నలిస్టుల సూచనలు, సలహాలు కూడా అందించాలని కోరారు. జర్నలిస్టుల సంక్షేమానికి ప్రత్యేక నిధిని ఏర్పాటు చేస్తే బాగుంటుందని ఇప్పటికే ప్రభుత్వ పెద్దలతో చెప్పామని, అనునిత్యం పని ఒత్తిడితో ఉండే జర్నలిస్టులు ఆరోగ్యాల పట్ల, కుటుంబాల పట్ల శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఎంతో కాలంగా విలేకరులు ఎదురుచూస్తున్న ఇళ్ల స్థలాల సమస్య పరిష్కరించేందుకు కృషి మొదలు పెట్టామని, దీనిపై ఇప్పటికే కలెక్టర్ తో పలు దఫాలుగా చర్చించామని, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరలో కార్యరూపం దాల్చేందుకు ప్రయత్నింస్తామని తెలిపారు. అర్హులైన ప్రతీ ఒక్క జర్నలిస్టుకు ఇంటి జాగా వచ్చేందుకు తన వంతు ప్రయత్నం తప్పకుండా ఉంటుందని, దీనిలో ఎలాంటి సందేహాలకు తావులేదన్నారు. నాగాచారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సూర్య పేపర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఎండీ షఫీ, రాజ్ కుమార్ తాండ్ర, చుంచుపల్లి మండల (సూర్య) రిపోర్టర్ జాన్సన్ డేవిడ్ (బాబు), సుజాతనగర్ రిపోర్టర్ రహీమ్, సీనియర్ విలేకరులు మోటమర్రి రామకృష్ణ, జనుమాల రమేష్, పండా సత్యానంద్, కాగితపు వెంకటేశ్వరరావు, దాసరి వెంకటేశ్వరావు, కల్లోజి శ్రీనివాస్, లక్ష్మణ్ రావు, శశి, గోవింద్, సతీష్, నరసింహారావు, రాజేష్, ఈశ్వర్, నవీన్ కుమార్, అనుపమ తదితరులు పాల్గొన్నారు.

# వైభవోపేతంగా గణేష్ శోభాయాత్ర



మొదటి పేజీ తరువాయి

ఖైరతాబాద్ మహా గణేష్ శోభా యాత్ర ముగిసి గంగమ్మ తల్లి ఒడ్డుకు చేరుకుందని, ప్రస్తుతం ఖమ్మం నగరంలో శోభాయాత్ర ప్రారంభమవుతుందని అన్నారు. గణేష్ దయవల్ల రాష్ట్రంలో మంచి వర్షాలు పడి పంటలు బాగుండాలని, రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపే శక్తి ఆ గణనాథుడు ముఖ్యమంత్రికి ఇవ్వాలని కోరారు. ఖమ్మం జిల్లా పరిపాలన రాష్ట్రానికి ఆదర్శంగా ఉండేలా కలెక్టర్ నేతృత్వంలో నడపడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ఖమ్మం నగరానికి మంచి కార్యక్రమాలు చేసిన కలెక్టర్ గా అనుదీప్ దురిశెట్టి మంచి పేరు తెచ్చుకోవాలని మంత్రి సూచించారు. గత సంవత్సరం మున్నేరు నదికి భారీ వరదలు వచ్చి ఖమ్మం ప్రజలు చాలా ఇబ్బంది పడ్డారని, గణనాథుని దయవల్ల బాగా పని చేసి ప్రాణ నష్టం జరగకుండా, అన్ని సౌకర్యాలు కల్పించి పెద్ద ఎత్తున పునరావాస కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. వినాయకుడి ఆశీర్వాదంతో నగరంలో ప్రారంభించిన కేబుల్ బ్రిడ్జి, రిటైనింగ్ వాల్, ఖమ్మం ఖిల్లా రోప్ వే వంటి అనేక అభివృద్ధి పనులు త్వరగా పూర్తి కావాలని మంత్రి ఆకాంక్షించారు. గణేష్ శోభాయాత్ర, నిమజ్జన కార్యక్రమాన్ని భక్తులు ప్రశాంతంగా సజావుగా జరుపు కోవాలని, ఎక్కడ ఎటువంటి పొరపాట్లు జరగవద్దని అన్నారు. సజావుగా వినాయక నిమజ్జనం నిర్వహించడంలో ఉత్సవ కమిటీ సభ్యులు భక్తులు, అధికారులకు, పోలీసులకు సహకారం అందించాలని మంత్రి సూచించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ అంగరంగ వైభవంగా నవరాత్రి ఉత్సవాలు ముగించుకుని గణనాథులు నిమజ్జనానికి సిద్ధం అయ్యాయని, మంత్రి ఆదేశాల మేరకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేశామని అన్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని లోటు పాట్లను భర్తీ చేశామని అన్నారు. వినాయక నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా అధికారులకు సంపూర్ణ సహకారం అందించాలని, ప్రతి ఒక్కరూ స్వీయ నియంత్రణ పాటించాలని అన్నారు. ఖమ్మం జిల్లా ప్రజల మీద విఘ్నేశ్వరుని ఆశీర్వాధం ఉండాలని ప్రజలందరికీ సుఖసంతోషాలు అందాలని ప్రార్థిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మేయర్ పునుకోల్లు నీరజ, మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# వెళ్లి రా తండ్రి... మళ్లి రా గణేశుడా...

మొదటి పేజీ తరువాయి





ఈ క్రమములో భద్రాచలం గోదావరి కరకట్ట వద్ద రద్దీ నెలకొంది. భద్రాచలంలో ప్రతిష్ఠించిన అధిక శాతం వినాయక ప్రతిమల నిమజ్జనం ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండ 250మంది పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. భద్రాద్రిలో గణేషుడి నిమజ్జనం వేలాది మంది భక్తుల కొలహాల మధ్య నిర్విఘ్నంగా కొనసాగింది.. నిమజ్జనం కోసం శనివారం నాలుగు గంటల నుండే ఏర్పాట్లు చేశారు.. తొమ్మిది రోజులు పూజలు అందుకున్న బొజ్జ గణపయ్య చివరి పూజలు అనంతరం భద్రాచలంలో నిమజ్జనం పూర్తయింది. గణనాథుని చివరి రోజు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 250 మంది పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ పరివేక్షణలో భద్రాచలం ఏఎస్ పి విక్రమ్ కుమార్ సింగ్ ఆదేశాలతో పట్టణ సీఐ నాగరాజు ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఏర్పాట్లు చేసి ఎటువంటి సంఘటనలు జరగకుండా అధికారులు ప్రశాంతంగా నిమంజరాన్ని పూర్తి చేశారు.. భద్రాచలం లో సాయంత్రం నాలుగు గంటలకు చివరి పూజల అనంతరం అంబేద్కర్ సెంటర్ యు బి రోడ్డు, చెక్పోస్ట్,బ్రిడ్జి సెంటర్ నుండి గోదారి వరకు సాగిన గణపతి శోభయాత్ర ను గణేషుడి నిమజ్జనాన్ని ప్రత్యక్షంగా చూసి తరించేందుకు భక్తులు వేలాదిమంది తరలివచ్చారు. దీనితో గోదావరి పరిసర ప్రాంతాలు కిక్కిరిచ్చిపోయాయి.. గణపతి బప్పా మోరియా నినాదాలతో హోరెత్తిపోయాయి.. మహాగణపతి నిమజ్జనాన్ని చూసిన భక్తులు పులకించిపోయారు. గోదావరిలో వద్ద భారీ క్రేనులతో విగ్రహాలను వరుస క్రమంలో లాంచ్ పైకి ఎక్కించి గంగమ్మ మధ్యలోకి తీసుకువెళ్లి నిమజ్జనం చేశారు.. మహాశక్తి గణపతి దర్శనము ఇచ్చిన లంబోదరుడు తొమ్మిది రోజులు పూజల తర్వాత గంగ ఒడికి వేల తాళాలతో ఆటల పాటలతో నృత్యాలతో డాన్సులతో భద్రాచలంలో మహా గణపతి శోభాయాత్ర అంగరంగ వైభవంగా నిమజ్జనం పూర్తి అయింది.

# జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చేవరకు విశ్రమించను

## ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

### పాల్వంచ ప్రెస్ క్లబ్ లో ఘనంగా జర్నలిస్ట్ డే



**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్) –** జర్నలిస్టులందరూ నాకు ఎంతో అండదండగా నిలిచి సహాయం చేశారని మీ అందరికీ ఇండ్ల స్థలాలు ఇచ్చే వరకు విశ్రమించనని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. జర్నలిస్ట్ డే సందర్భంగా పాల్వంచలోని ప్రెస్ క్లబ్ లో కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా జర్నలిస్ట్ వేడుకలు జరిగాయి .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే కేక్ కట్ చేసి జర్నలిస్టులందరినీ శాలువాలతో సత్కరించారు. జర్నలిస్టులకు అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం ప్రెస్ క్లబ్ కమిటీ తరఫున జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల కేటాయించాలని జర్నలిస్టులు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మాట్లాడుతూ సమాజంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. ప్రజలకు ప్రజాప్రతినిధులకు ప్రభుత్వానికి వారదులుగా అనేక ప్రజా సమస్యలను గుర్తించి వార్తలు రాసి ప్రభుత్వం దృష్టికి తెచ్చి వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నారని అన్నారు. పాల్వంచ లో జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చే బాధ్యత నాదని అన్నారు. త్వరలోనే జర్నలిస్టులందరికీ స్థలాలు ఇచ్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో పాల్వంచ ప్రెస్ క్లబ్ సభ్యులు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె సాబీర్ భాష, రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కళాశాలలో అసిస్టెంట్ కలెక్టర్ పర్యటన





**అశ్వారావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్) –** పట్టణపరిధిలోని వ్యవసాయ కళాశాలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ సౌరబ్ శర్మ శనివారం పర్యటించారు. ముందుగా కళాశాల భోదన సిబ్బందితో ముఖాముఖి చేస్తూ కళాశాల కార్యచరణ, కళాశాల స్థాపన, అభివృద్ధి, వ్యవసాయ విద్యార్థుల కోర్సులు, వారికి భవిష్యత్తులో ఉన్నత చదువులు, ఉద్యోగ అవకాశాల గురించి తెలుసుకున్నారు. కళాశాలలో కీలక పాత్ర పోషిస్తున్న వ్యవసాయ క్షేత్రాలను అన్నింటిని చూసి కళాశాల సిబ్బందిని అభినందించారు. వ్యవసాయ, ఉద్యాన పంటల్లో అంతర పంటల సాగు, పంటల వైవిధ్యం, నూతన సాంకేతికతను అందిపుంచుకుంటూ విద్యార్థులకు బోదన చేయడం, క్షేత్రస్థాయి అనుభవాన్ని పెంపొందిస్తాయని కొనియాడారు. ఈ కళాశాల క్షేత్ర దర్శనలో మామిడి దేశ, విదేశ వంగడాల గురించి తెలుసుకోవడం, కొబ్బరిలో వివిధ అంతర పంటలు సాగు, క్షేత్రాల్లోని ప్రతి పంటకు క్యూ ఆర్ సంకేతికత జోడించి వ్యవసాయ విద్యని ఎంతో ఆసక్తికరంగా తెలియజేసిన విధానాన్ని అభినందించారు. వ్యవసాయంలో రైతులు కేవలం సాంప్రదాయ పద్ధతుల్లో కాకుండా ఆధునిక పద్దతుల్లో పంటల సాగు చేయాలని, అదనపు ఆదాయం కోసం నూతన సాంకేతికతను అవలంభించాలని కోరారు. జీవనియంత్రన పరిశోధనశాల, పుట్టగొడుగుల పరిశోధనశాల, భూసార పరీక్ష కేంద్రం వీక్షించి, నాలగవ సంవత్సర విద్యార్థులు చేస్తున్న కార్యచరణ ను పరిశీలించారు. కళాశాల ఇంచార్జ అసోసియెట్ డిన్ డా.ఐ. వి. శ్రీనివాసరెడ్డి, కళాశాల బోధన సిబ్బంది డా. ఎమ్. రాంప్రసాద్, డా.కె.శిరీష , డా. టి.శ్రావన్ కుమార్, డా.డి. స్రవంతి, డా. జాంబమ్మ, డా జెమీమ, డా. దీపక్ రెడ్డి పాల్గొన్నారు.

## శ్యామల వెంకటరెడ్డి 29వ వర్ధంతి సభ



**భద్రాచలం ఆర్‌సి, సూర్య(మేజర్ న్యూస్ )–** అమరజీవి శ్యామల వెంకటరెడ్డి స్ఫూర్తితో వర్గ పోరాటాలు సాగించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బి.నర్సారెడ్డి పిలుపునిచ్చారు. భద్రాచలం ఉమ్మడి డివిజన్ నాయకులు, రైతు సంఘం నేత అమరజీవి శ్యామల వెంకటరెడ్డి 29వ వర్ధంతి సభ పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన జరిగింది. ముందుగా వెంకటరెడ్డి చిత్రపటానికి పార్టీ సీనియర్ నాయకులు బిబిజి తిలక్, ఎం వి ఎస్ నారాయణ లు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో ఎంబీ నర్సారెడ్డి మాట్లాడుతూ నమ్మిన సిద్ధాంతం కోసం ప్రాణాలు అర్పించిన మహానేత వెంకటరెడ్డి అని అన్నారు. అనేకసార్లు నక్సలైట్లు దాడులు జరిపినా, పార్టీకి రాజీనామా చేయకపోతే ప్రాణాలు తీస్తామని బెదిరించినా బెదరక నమ్మిన సిద్ధాంతంకు కట్టుబడి పార్టీ అభివృద్ధి కోసం కృషి చేశారన్నారు. భద్రాచలం డివిజన్లో రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కోసం, దళారుల దోపిడికి వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించారని గుర్తు చేశారు. వ్యవసాయ కార్మికులు కూలి రేట్ల కోసం సాగించిన పోరాటానికి బాసటగా నిలిచారని అన్నారు. ఏజెన్సీలోని ఆదివాసి గ్రామాల అభివృద్ధి రోడ్లు, విద్యుత్తు సాగునీరు, త్రాగునీరు తదితర సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పరితపించారని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సున్నం గంగా పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పి సంతోష్ కుమార్, డి. సీతాలక్ష్మి, పట్టణ కమిటీ సభ్యులు ఎన్ నాగరాజు, ఉస్తెల జ్యోతి, కొలగాని రమేష్, కుంజా శ్రీనివాస్,కోరాడ శ్రీనివాస్, భూపేంద్ర, శాఖ కార్యదర్శులు వేణు, నాగలక్ష్మి సీనియర్ నాయకులు బి జె ఎల్ పి దాసు, మురళి,తదితరులు పాల్గొన్నారు.

## మతతత్వ, ఫాసిస్ట్ శక్తులకు వ్యతిరేకంగా పోరాడిన ఘనుడు ఏచూరి

### సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి



**భద్రాచలం ఆర్‌సి,సూర్య (మేజర్ న్యూస్) –** దేశంలో మతతత్వ, ఫాసిస్టు శక్తులకు వ్యతిరేకంగా పోరాడిన ఘనుడు కామ్రేడ్ సీతారాం ఏచూరి అని పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అన్నారు. సీతారాం ఏచూరి ప్రధమ వర్ధంతి సభ 19వ వార్డు కమిటీ ఆధ్వర్యంలో వార్డు కన్వీనర్ డీ కనక శ్రీ అధ్యక్షతన నిర్వహించారు.ముందుగా ఏచూరి చిత్రపటానికి పార్టీ సీనియర్ నాయకులు మూంద్రు ఝాన్సీ పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభలో స్వామి మాట్లాడుతూ దేశంలో మత ఉన్మాద శక్తులు ప్రజల మధ్య మతం పేరుతో చిచ్చు పెడుతున్నారని, దేశసమైక్యతను, ఐక్యతను విచ్ఛిన్నం చేస్తుందన్నారు. దేశాన్ని పాలిస్తున్న బిజెపి ప్రభుత్వం రాజ్యాంగ మౌలిక అంశాలను ప్రజాస్వామ్యం, లౌకికవాదం, ఫెడరలిజం, సామ్యవాదం లను ధ్వంసం చేస్తోందని, ఎలక్షన్ కమిషన్, సిబిఐ, ఐడి స్వయం ప్రతిపత్తి కలిగిన రాజ్యాంగ సంస్థలను కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని పేర్కొన్నారు. బీహార్ లో ఓట్లను తొలగిస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తోందని విమర్శించారు.ఏచూరి దేశ సమైక్యత, సమగ్రత కోసం పాటుపడ్డారని అన్నారు. మతతత్వ శక్తులకు వ్యతిరేకంగా ప్రజాతంత్ర లౌకిక శక్తులను ఐక్యం చేసేందుకు ప్రత్యేకంగా కృషి చేశారని గుర్తు చేశారు. ఆయన స్ఫూర్తితో మతతత్వ శక్తులకు వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అదే ఆయనకు ఇచ్చే ఘన నివాళి అని అన్నారు.ఈ వర్ధంతి సభలో పార్టీ పట్టణ కమిటీ సభ్యులు సీనియర్ నాయకులు నాదెళ్ల లీలావతి, శాఖ కార్యదర్శి కాక రమణ, జి.నాగలక్ష్మి, సింగ్ కోటేశ్వరరావు,బేగం, హైమావతి, చోటిమా, దేవి, వీరభద్రం, శ్రీనివాసరావు, సత్యవతి, తదితరులు పాల్గొన్నారు.

## జేకే5 ఉపరితల గని ఉద్యోగులను అభినందించిన జియం

**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)–** జవహర్ ఖని(జేకే5) ఓపెన్ కాస్ట్ కు ఫైవ్ స్టార్ రేటింగ్ వచ్చినందుకు ప్రాజెక్ట్ ఆఫీసర్ కృష్ణమోహన్, జేకే5 ఓసి ఉద్యోగులను ఏరియా జీఎం కృష్ణయ్య అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోని ప్రైవేట్, ప్రభుత్వరంగ బొగ్గుఉత్పత్తి కంపెనీలలో గల ప్రమాదరహిత గనులకు కేంద్రబొగ్గు మంత్రిత్వశాఖ వారు ప్రతిఏడాది అందజేస్తున్న ఫైవ్ స్టార్ అత్యుత్తమ గనుల అవార్డుకు ఈసారి సింగరేణి ఇల్లందు ఏరియాలోని జవహర్ ఖని5 ఓపెన్ కాస్ట్ ఈ అవార్డు అందుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. అలాగే నూతన జేకే ఉపరితల గని కూడా ఇదే ఒరవడిని కొనసాగిస్తూ భవిష్యత్తులో కూడా గనికి కేటాయించిన ఉత్పత్తితోపాటు రక్షణపై ప్రత్యేకశ్రద్ధ చూపుతున్న ఇతరగనులకు ఆదర్శంగా నిలుస్తు ఉత్పత్తి, ఉత్పాదకత పెంచుతూ సింగరేణికి మరింత మంచిపేరు తీసుకురావాలని జీఎం అన్నారు.ఈ




కార్యక్రమంలో ఏరియా సేఫ్టీ ఆఫీసర్ జాకీర్ హుస్సేన్, ఏరియా డీజీఎం (పర్సనల్) అజ్మీర తుకారాం, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ వి.అజయ్ పాల్గొన్నారు.

## నర్రా రమేష్ మృతి పార్టీకి తీరని లోటు...

### భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సంతాప సభ...



**భద్రాచలం ఆర్‌సి, సూర్య (మేజర్‌న్యూస్) –** సిపిఎం ఖమ్మం జిల్లా నాయకులు నర్రా రమేష్ మృతి పార్టీకి, కుటుంబానికి తీరని లోటని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి, పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామిలు అన్నారు. పార్టీ భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో డివైఎఫ్ఐ సీనియర్ నాయకులు పి సంతోష్ కుమార్ అధ్యక్షతన నర్రా రమేష్ మృతికి నివాళులర్పిస్తూ సంతాప సభ నిర్వహించారు. ఈ సభలో వారు మాట్లాడుతూ నర్రా రమేష్ విద్యార్థి, యువజన,కార్మిక రంగాలలో ఎనలేని కృషి చేశారని అన్నారు. మార్క్సిస్టు పార్టీ నాయకుడిగా నమ్మిన సిద్ధాంతం కోసం తుది శ్వాస వరకు అనేక ఆటుపోట్లను ఎదుర్కొని నిలిచారని అన్నారు. ప్రజా సమస్యలపై అనేక మిలిటెంట్ ఉద్యమాలు నిర్వహించారని అన్నారు. సిపిఎం పార్టీ భద్రాచలం పట్టణ కమిటీ తరఫున సంతాపాన్ని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సున్నం గంగా,పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు డి సీతాలక్ష్మి పట్టణ కమిటీ సభ్యులు యు జ్యోతి, ఎన్ నాగరాజు, కుల గాని రమేష్,కోరాడ శ్రీనివాస్, ఎస్ భూపేంద్ర,కుంజా శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇరిగేషన్ చైర్మన్ ముర్వా విజయబాబు జన్మదిన వేడుకలు..





**దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్) –** తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల సంస్థల చైర్మన్ మువ్వా విజయబాబు 47వ జన్మదిన వేడుకలు మండల కేంద్రంలోని వైయస్సార్ విగ్రహం వద్ద శనివారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేకును కట్ చేసి బాణా సంచాలు కాల్చి మువ్వా విజయ్ బాబు కు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ క్రమంలోనే కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ స్నేహశీలి, మంత్రి పొంగిలేటి అభిమాని రాష్ట్ర నీటిపారుదల సంస్థల చైర్మన్ మువ్వా విజయబాబు జన్మదిన వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిన్న శెట్టి యుగంధర్, అత్తులూరి వెంకట రామారావు, పగడాల రాంబాబు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చిన్న శెట్టి చిట్టిబాబు, చిన్న శెట్టి సత్యనారాయణ, పర్వతనేని ప్రసాద్, బూత్ కమిటీల కన్వీనర్ కక్కిరాల రమేష్, రొయ్యల కుమార్, సాయిల నరసింహారావు, చిన్న శెట్టి గోపి, పసుమర్తి పెద్దబాబు, పసుమర్తి చిన్నబాబు, చిన్న శెట్టి రమేష్, కోరుకొండ భాస్కరరావు, తాళ్ల శంకర్, భాష,జెట్టి వెంకటేశ్వరరావు,తదితర నాయకులు పాల్గొన్నారు.

## కార్మికులకుఇచ్చిన హామీలు ప్రభుత్వం అమలు చేయాలి- జేఏసీ



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని,సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో శనివారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టేకులపల్లి మండలంలోని, సింగరేణికాలని, పార్క్ కెఓసి, పిఓ ఆఫీస్ వద్ద ,కాంట్రాక్ట్ కార్మికుల మస్టర్ అడ్డావద్ద, ఈనెల 12న చలో ప్రజా భవన్ ప్రచారం కోసం, పోస్టర్స్ కరపత్రాలు, ఆవిష్కరించిన ట్లు తెలిపారు. జేఏసీ నాయకులు షేక్ యాకుబ్ షావలి, ఎస్ ఏ నబి, రామ్ సింగ్ లు మాట్లాడుతూ సింగరేణిలో పర్మినెంట్ కార్మికులు 40 వేల మంది ఉండగా, కాంట్రాక్టు కార్మికులు 30 వేల మంది, 56 డిపార్ట్మెంట్లలో పనిచేస్తున్నారన్నారు. ఒక్క పర్మినెంట్ కార్మికుడికి ఇచ్చే జీతంతో, 10 మంది కాంట్రాక్టు కార్మికులతో పని చేయించుకుంటున్నారని, తక్కువ వేతనాలు ఇవ్వడం మూలానే , సింగరేణిలో లాభాలు వచ్చాయని గుర్తు చేశారు. ఈ లాభాలలో పోయిన సంవత్సరం రూ 5 వేలు మాత్రమే కాంట్రాక్టు కార్మికులకు ఇచ్చారని, ఈ వార్షిక లాభాలలో రూ 20వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత 12 సంవత్సరాలుగా కార్మికుల వేతనాలు పెంచలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నెల రోజులనే ,జీతాలు పెంచుతున్న ముఖ్యమంత్రి. రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని, 20 నెలలు దాటినా , హామీ అమలు కాలేదన్నారు. హామీల అమలు కొరకు, ప్రభుత్వం సింగరేణి యాజమాన్యం మీద ఒత్తిడి పెంచేందుకు, కాంట్రాక్టు కార్మికులు వ్యక్తిగత దరఖాస్తులతో, ఈ నెల 12న హైదరాబాదులోని, చలో ప్రజాభవన్ కు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జరుకుల సుందర్, కుడుదుల వీరన్న ,రామ్ కుమార్, బాలు ,శివయ్య ,షఫీ, నాగమణి ,ఎర్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఫారెస్ట్ అధికారులు పత్తి పంటను పీకడం అన్యాయం




**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** మండలం లోని సంపత్ నగర్ గ్రామపంచాయతీ పరిధిలో గల సిద్ధారం సమీపంలో పత్తి పంటను ఫారెస్ట్ అధికారులు, ఫారెస్ట్ భూమి అంటూ పీకి వేయడం అన్యాయమని రైతులు శనివారం ఆవేదన వ్యక్తం చేశారు. సంపత్ నగర్ గ్రామం.ఎల్లయ్య, సిద్ధారం గ్రామానికి చెందిన జబ్బా రమేష్ లు పత్తి పంటను వేలాది రూపాయలు ఖర్చుపెట్టి సాగు చేశారు. ఇద్దరు రైతులను సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి ధర్మపురి వీర బ్రహ్మాచారి, డివిజన్ నాయకులు జరుపుల. సుందర్ లు రైతులతో మాట్లాడి విషయాలు తెలుసుకొని ఫారెస్ట్ అధికారుల తీరును ఖండించారు. ఇద్దరి రైతుల పత్తి చేను, సుమారు 5 నుండి 6 ఎకరాలభూమిలో సాగుచేసిన, పత్తి పంటను, ఫారెస్ట్ అధికారులు పీకేయటం, దారుణమని, ఆరుగాలం కష్టపడి, పెట్టుబడి పెట్టి ,రైతులు అప్పులై ఇబ్బంది పడతా ఉంటే,ఫారెస్ట్ అధికారులు, మానత్వం లేకుండా చేతికి వచ్చిన పంటను, పీకడం సరికాదని,ఎకరానికి నష్టపరిహారం రూ 70వేలు ఇవ్వాలని, అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. మొక్కలు వేస్తామని రైతులకు బెదిరించడం, సరికాదని ఫారెస్ట్ అధికారులు రైతులకు జోలికి వస్తే ,సహించేది లేదని హెచ్చరించారు. ప్రభుత్వం జోక్యం చేసుకొని, రైతుల పట్ల, ఫారెస్ట్అధికారుల దౌర్జన్యాన్ని ఆపాలని, రైతులకు పోడు భూములు పట్టా ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# కృషికి దక్కిన ఉపాధ్యాయుని ఫలితం



**టేకులపల్లి, సూర్య (మేజర్న్యూస్)–** విద్యార్థులకు వినూత్న పద్ధతుల్లో విత్తనాల సేకరణ, మొక్కల పెంపకంలో భాగంగా గుర్తించి ఉత్తమ ప్రశంస పత్రం ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడం కృషికి దక్కిన ఫలితం అని ఎంపీపీ ఎస్ హనుమతండ పాఠశాల ఉపాధ్యాయుడు ధరావత్ జైల్ సింగ్ శనివారం అభిప్రాయపడ్డారు. ప్రాథమికస్థాయిలో విద్యార్థులకు, చాలా సులభంగా అర్థమయ్యేలా, ప్రకృతి ,జీవజాతులను, మొక్కల పెంపకం పై అర్థం చేసుకోవడం కోసం, ప్రతి పాఠశాల నుంచి విత్తన సేకరణలో భాగంగా సులానగర్ కాంప్లెక్స్ పరిధిలో హనుమతండా పాఠశాల మొదటి స్థానం రాగా, అది గుర్తించిన అధికారులు, ఉత్తమ ఉపాధ్యాయునిగా మెమొంటో ప్రశంస పత్రం, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, అశ్వరావుపేట ఎమ్మెల్యే చేతులమీదుగా అందుకోవడంతో తోటి ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించినట్లు తెలిపారు.

# రేపు ఎంపీడీఓ కార్యాలయంలో రాజకీయ నాయకులతో సమావేశం

## ఎంపీడీవో రవీంద్రారెడ్డి.



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) –** ఈనెల 8వ తేదీన స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఉదయం 11 గంటలకు సమావేశం నిర్వహించబడుతుందని మండలం అభివృద్ధి అధికారి రవీంద్రారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తెలియజేస్తూ ఎంపీటీసీ, జడ్పిటిసి, ఎన్నికల ముసాయిదు ఫోటోల జాబితా పై పోలింగ్ కేంద్రాల పై చర్చించడం జరుగుతుందని ఆయన తెలిపారు.ఈ క్రమంలోనే మండల రాజకీయ పార్టీల ప్రతినిధులు మండల పరిషత్ కార్యాలయానికి సకాలంలో హాజరు కావాలని ఆయన కోరారు.

# కొల్లు పద్మ ఆధ్వర్యంలో ఘనంగా గణేష్ నిమజ్జనం



**లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్న్యూస్)–** మండలపరిధిలోని శ్రీనగర్ పంచాయతీలో వినాయక చవితి దగ్గర నుండి అనంత పద్మనాభ చతుర్దశి వరకు అంగరంగ వైభవంగా 11 రోజులు పూజలు అందుకొని నిమజ్జనానికి గౌరమ్మ తనయుడు గంగమ్మ ఒడిలోకి గణేష్ మహరాజ్ని శోభాయమానంగా కొల్లు వారి కుటుంబం సభ్యులు సాగనంపారు.ఈ కార్యక్రమంలో బస్తీ వాసులు, శ్రీనగర్ సీనియర్ మాజీ తాజా ఎంపీటీసీ కొల్లు పద్మ, కొండలరావు సంపత్ కుమార్ ,పావని,, కియాన్స్,సంతోష్ కుమార్, నాగమణి, యషిక, లోహితాక్ష్ , శ్రీనివాస్, నాగేంద్ర, సందీప్,వరసురజ్, సునీత, హరిణి, జయ, తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టర్ గడపర్తి శ్రీనివాస్ మృతికి డీవీనే కారణం

## మృతుని కుటుంబీకుల ఆరోపణ

## మాజీ మున్సిపల్ చైర్మన్ ఇంటి ముందు మృతదేహంతో బంధువుల ఆందోళన







**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్) –** ఇల్లందు మున్సిపాలిటీ మాజీ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరావు ఇంటిపై కాంట్రాక్టర్ గడపర్తి శ్రీనివాస్ బంధువులు శనివారం ఉదయం దాడి చేశారు. వివరాల్లోకి వెళ్తే..ఇల్లందు మాజీ మున్సిపల్ చైర్మన్ డీవీ, కారేపల్లి మండలం మట్లగూడెం గ్రామానికి చెందిన బావమరిది అయిన గడపర్తి శ్రీనివాస్ కలిసి రియల్ ఎస్టేట్ సహా పలు వ్యాపారాలలో భాగస్వాములుగా ఉన్నారు. ఇదే విషయమై గత శుక్రవారం ఖమ్మంలో జరిగిన ఆర్థిక లావాదేవీల విషయంలో గొడవ జరిగిందని, గత ఏడాది కాలంగా ఆర్థిక లావాదేవీల విషయంలో తనకు న్యాయం జరగట్లేదని ఈసారైనా తనకు లావాదేవీలలో న్యాయం జరుగుతుందని భావించిన కాంట్రాక్టర్ శ్రీనివాస్ కు మొండిచేయి ఎదురైంది. ఈ నేపథ్యంలో తీవ్ర మనోవేదనకు గురైన గడపర్తి శ్రీనివాస్ శుక్రవారం రాత్రి పొలం వద్దకు వెళ్లి తన కారులోనే మోనాసిఫ్ పురుగులమందు తాగి ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. గత కొంతకాలంగా వీరిరువురి మధ్య ఆర్థిక లావాదేవీల విషయంలో బేధాభిప్రాయాలు వచ్చినట్లు మృతుని బంధువులు ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలోనే ఆర్థిక లావాదేవీలకు సంబంధించి లెక్కలు జరిగినప్పటికీ బావమరిది శ్రీనివాస్ తనకు అన్యాయం జరిగిందనీ పలుమార్లు కుటుంబసభ్యులు, బంధువులతో ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. ఇదే కోవలో ఆర్థిక లావాదేవీల కొరకై శుక్రవారం రాత్రి బంధువులు, పెద్దల సమక్షంలో జరిగిన చర్చల్లో సైతం తనకు న్యాయం జరగలేదని శ్రీనివాస్ ఆవేదనకు గురయ్యారని బంధువులు తెలిపారు. గతకొంతకాలంగా ఆర్థిక లావాదేవీల సమస్య పరిష్కారం కాకపోవడంతో మాజీ మున్సిపల్ చైర్మన్ డీవీ బావమరిది కాంట్రాక్టర్ గడపర్తి శ్రీనివాస్ పురుగులమందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డారు. దీంతో ఆగ్రహించిన కుటుంబీకులు, బంధువులు మృతదేహాన్ని పట్టణంలోని డీవీ ఇంటివద్దకు తీసుకొచ్చి ఆందోళన చేపట్టడం జరిగింది. ఈ క్రమంలో కారు, ఇంటిఅద్దాలు ధ్వంసం చేశారు. తమకు న్యాయ చేయాలని బంధువులు పోలీసులను వేడుకున్నారు.

# నిరుపేద జర్నలిస్టుల ఇండ్ల విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్తా

## జర్నలిస్టు డే వేడుకల్లో ఎంపీడీవో జమలారెడ్డి



**బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్) –** మండలంలో అర్హత కలిగి నిరుపేదలుగా ఉన్న జర్నలి స్టులకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే విష యంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు దృష్టికి సమస్యను తీసుకువె ళ్ళతానని బూర్గంపాడు ఎంపీడీవో జమలారెడ్డి అన్నా రు. శనివారం బూర్గంపాడు ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్లో ఏర్పా టు చేసిన జర్నలిస్టు డే వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.నిజాలను నిర్భయంగా రాస్తూ సమాజంలో నాల్గవ స్తం భంగా ఉన్న జర్నలిస్టుల సేవలు వెలకట్టలేనివ న్నారు. ప్రజా సమస్యలను తమ కథనాల ద్వారా అధికారుల దృష్టికి తెచ్చి పరిష్కారం జరిగే లా కృషిచేస్తున్న జర్నలిస్టులు మార్గద ర్శకుల న్నారు. ప్రస్తుతం జర్నలిస్టులు కడుపేద పరిస్థి తులు ఎదుర్కొంటున్నారని, వారి సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలని ఆయన కోరారు. అర్హత కలిగిన నిరు పేద జర్నలిస్టుల ఇళ్లస్థ లాలు కేటాయింపు విషయంలో ప్రభుత్వం పునరాలోచన చేయాలని, మండల జర్నలి స్టుల ఇళ్ల స్థలాల విషయమై ఎమ్మెల్యే పాయం వెంక టేశ్వర్లు దృష్టికి తీసుకువెళ్లి ఇళు మంజూరు చేసేలా కృషిచేస్తానన్నారు. అనంతరం జర్న లిస్టు డే వేడుకల్లో పాల్గొని కేక్ కట్చేసి జర్నలి స్టులను శాలువాతో సత్కరించారు. ప్రెస్ క్లబ్ బాధ్యులు ఎంపీడీవో జమలారెడ్డి, ఎస్సై మేడా ప్రసాద్, ఎంపీవో బాలయ్య, మాజీ సొసైటీ చై ర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డిలను శాలువాతో ఘనంగా సత్కరించారు. ప్రెస్ క్లబ్లో జర్నలిస్టు డే వేడుకలకు అధికారులతో పాటు మాజీ జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత, సొసైటీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, ఎంపీటీసీ స భ్యులు వల్లూరిపల్లి వంశీకృష్ణ, టిఆర్ఎస్ పార్టీ మం డల వర్కింగ్ ప్రెసి డెంట్ జలగం జగదీష్, సారపాక పట్టణ అధ్యక్షుడు కొనకంచి శ్రీనులతో పాటు లక్ష్మీపురం మాజీ ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, కాంగ్రెస్ మహిళా నాయకురాలు బర్ల నాగమణి, కైపు శ్రీనివా సరెడ్డి ఇంగువ రమేష్, బాదం రమేష్ రెడ్డి, బాదం నాగిరెడ్డి, బిజ్జం వెంకటేశ్వ రరెడ్డి తదితరులు హాజరై జర్నలిస్టులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్ర మంలో ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షుడు తోకల మోహన్ రావు,అధ్యక్ష, కార్యదర్శులు బి జ్జం వెంకట్రామిరెడ్డి, గుద్దేటి ప్రవీణ్, కోశాధికారి గొడపర్తి రాంబాబు లతో పాటు క్లబ్ సభ్యులు, పాత్రికేయులు పాల్గొన్నారు.

# గణనాథునికి పూజలు నిర్వహించిన టిబిజికేఎస్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కూసన వీర భద్రం



**చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** మండలపరిధిలోని బాబుక్యాంప్లో గత 18 సంవత్సరాలుగా జెఎంఎ యూత్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రులు నిర్వహిస్తున్నారు.ఈ సంవత్సరము కూడా బారి వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేసి దేదీప్యమానంగా విద్యుత్ అలంకరణలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు.నిత్యం దూప దీప నైవేద్యాలతో పూజలు ఘనముగా జరుపుకున్నారు.శనివారం చివరి రోజున బాబు క్యాంప్ మాజీ ఎంపీటీస, టిబిజికేఎస్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కూసన వీర భద్రం గణేష్ మండపానికి విచ్చేసి అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఎల్ల వేళల భక్తులందరిని కరుణించి సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండేలా దీవించాలని గణనాధుని ప్రార్థించారు. జెఎంఎ పరిధిలో ఎటువంటి సామాజిక శ్రేయస్సు అభివృద్ధి కార్యక్రమాలకు ఎల్లప్పుడూ నా సహాయ సహకారాలు ఉంటాయని నిర్వాహకులైన పాషా,సదా, శివలకు తెలియజేసారు. గణేష్ నిమజ్జనానికై భద్రాచలం తరలి వెళ్తున్న సందర్భంగా జాగ్రత్తగా తరలి వెళ్ళి క్షేమముగా ఇళ్ళకు చేరుకోవాలని సూచించారు.

# కట్టుదిట్టమైన భద్రత మధ్య ప్రశాంతంగా గణేష్ నిమజ్జనం




-పోలీస్ కమిషనర్ సునీల్ దత్




ఖమ్మం (సూర్య బ్యూరో): కట్టుదిట్టమైన పోలీసు భద్రత మధ్య జిల్లాలో గణేష్ నిమజ్జన శోభాయాత్ర ప్రశాంతంగా కొనసాగుతోందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. పోలీసు, విద్యుత్ , మున్సిపల్ , ఆర్ %డ% బి, వైద్య, పంచాయతీ, ఫైర్ ,రెవెన్యూ, మత్స్యశాఖ తదితర శాఖల అధికారుల ప్రణాళికాబద్ధంగా చేపట్టిన చర్యలతో ఇప్పటికే వందలాది వినాయక విగ్రహాలు గంగమ్మ ఒడిని చేరాయని తెలిపారు.శోభాయాత్ర ప్రారంభమైన అనంతరం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్,నగరపాలక కమిషనర్ అభిషేక్ అగస్త్య కల్వవోడ్డు మున్నేరు ఘాట్ ను సందర్శించారు.శోభాయాత్రలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా భారీ ఎత్తున పోలీసు బలగాలను మోహరించి అడుగడుగునా యాత్ర సాగుతున్న తీరును సీనియర్ పోలీసు అధికారులు అడిషనల్ డీసీపీలు ప్రసాద్ రావు లు ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ కిందిస్థాయి సిబ్బందికి దిశానిర్దేశం చేస్తున్నామని తెలిపారు.ప్రతి గణేష్ మండపానికి పోలీసు శాఖ వరుస సంఖ్య కేటాయించగా అందుకు అనుగుణంగా రూట్ మ్యాప్ అనుసరించి పోలీసులు సూచించిన ప్రకారం శోభాయాత్రలో విగ్రహాలు ముందుకు సాగుతున్నాయని అన్నారు. శాంతి భద్రతల విఘాతం కలగకుండా ముందుగానే ప్రత్యేక నిఘా పెట్టినట్లు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా సుమారు 500 మంది పోలీసులతో భారీ బందోబస్తు కొనసాగుతుందని పెర్కొన్నారు. సామన్య ప్రయాణికులకు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ మార్గాలలో వెళ్లేందుకు వీలుగా ట్రాఫిక్ పోలీస్ సిబ్బందితో పకడ్బందీగా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ప్రకాష్ నగర్, కాల్వ వోడ్డు మున్నేరు వద్ద అడిషనల్ డీసీపీ కుమారస్వామి, విజయబాబు బందోబస్త్ పర్యవేక్షిస్తున్నారు.

## జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యాయ అవార్డు అందుకున్న వై. ప్రభాకర్



మధిర, సూర్య మేజర్ న్యూస్ : జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఖమ్మం కలెక్టర్ కార్యాలయంలో శనివారం నిర్వహి ంచిన కార్యక్రమంలో మధిర మండల విద్యాశాఖ అధికారి మధిర పట్టణ టీవీఎం పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై. ప్రభాకర్జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యాయ అవార్డును జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీజ చేతుల మీదుగాఅవార్డును అందు కున్నారు . వై ప్రభాకర్ గతంలో రెండు మూడు మండలాలకు విద్యా శాఖ అధికారిగా పనిచేస్తూ మరెన్నో పాఠశాలలకు ప్రధానోపాధ్యా యునిగా ఉంటూ ఆయా పాఠశాలల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులను విద్యార్థినీ విద్యార్థులను సరైన పద్ధతిలో మంచి విద్యార్థులుగా తీర్చిదిద్దటంలోను,పరీక్షల్లో ఉత్తమ ఫలితాలను సాధించడంలోను ఎంతో కృషి చేశారు. ప్రస్తుతం పని చేస్తున్న మధిర పట్టణంలోని మెయిన్ రోడ్ లో గల తెల్ల వసంతయ్య మెమోరియల్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయని పనిచేస్తూ గడిచిన విద్యా సంవత్సరంలో ఉత్తమ ఫలితాలను సాధించినందుకు గాను ఆయనకు జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యాయు లుగా అవార్డు ఇచ్చి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఈఓ ప్రభాకర్ మాట్లాడుతూ ఈ అవార్డు తన బాధ్యతను మరింతపెంచి ందన్నారు. మరింతమంది విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దడం తన ధ్యేయంగా పని చేస్తామన్నారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయుడు వై. ప్రభాకర్ ని అభినందించారు.

## అట్టహాసంగా గణేష్ నిమజ్జన శోభయాత్ర

### - ముగిసిన గణేష్ నవరాత్రి సంబరాలు



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్... పెనుబల్లి మండలంలో వినాయక చవితి నవ రాత్రి ఉత్సవాలు అంగరంగ వైభోగంగా నిర్వహించారు. నిమజ్జనానికి చివర రోజు కావడంతో వియ్యం బంజర్, పెనుబల్లి గ్రామాలలోని పురవీధులు గణేష్ మహారాజ్ కి జై... గణపతి పప్పా మోరియా... అంటూ భక్తులు హోరెత్తించారు. చిన్న పెద్ద యువతి యువకులు డీజే పాటలకు, తీన్మార్ డప్పులకు నాట్యం చేస్తూ ఉర్రూతలూగారు. పెనుబల్లి మండలం వియం బంజర్ గ్రామంలో సుబ్బయ్య గారి వీధిలో వీధిలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం, ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఆర్యవైశ్యులు ఏర్పాటుచేసిన గణనాథుడు, పెనుబల్లి తూర్పు బజార్లో భక్తుల పూజలు అందుకున్న పార్వతి పుత్రుడు గంగమ్మ చెంతకి పయనమైయ్యాడు. అత్యంత భక్తి శ్రద్ధలతో వినాయక నిమర్జన శోభ యాత్రతో గణేశుని గంగమ్మ వడికి చేర్చి గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా ముగించారు. వినాయకుడు ప్రత్యేకంగా అలంకరించిన రదాలపై ఊరేగుతూ దేదీప్యమానంగా వెలుగొందుతూ విద్యుత్ కాంతులలో భక్తులకు కన్నుల నిండుగా దర్శనమిచ్చాడు. నిమర్జన శోభ యాత్రలో మాతాబుల కాంతులు ధ్వనులతో, తీన్ మార్ డప్పులకు లయబద్ద నృత్యాలు చేస్తూ శోభ యాత్రలో భక్తులు కేరింతలతో ఉత్సాహంగా పాల్గొన్నారు. వీఎం బంజర్, పెనుబల్లి గ్రామ పురావిధుల్లో ఊరేగుతున్న పార్వతి పుత్రుడుకి భక్తులు స్వామి వారికి నీలారబోసి పాదాలు కడిగి గణపతికి దీప నైవేద్యాలు సమర్పించి హరతులు పట్టారు. సుబ్బయ్య గారి వీధిలో ఏర్పాటుచేసిన గణపతి మండపంలో నవరాత్రులు పూజలు అందుకున్న స్వామివారి లడ్డు ప్రసాదం వేలం పాటలో 24, 116 రూపాయలు రికార్డు ధర పలికింది. ఈ కార్యక్రమంలో ఆయా గణేష్ మండపాల కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వెలుగుమట్ల పార్కులో విరబూసిన స్నేహబంధం





ఖమ్మం (సూర్య బ్యూరో): ఏడేళ్ల ఎడబాటు కానీ హృదయాల్లో మాత్రం నిన్నటి తరగతి గదుల జ్ఞాపకాలే! కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ)లో చదివిన స్నేహితులు ఒకరినొ కరు మరచిపోలేక పోయారు. ఇంకా జీవితంలో పూర్తిగా స్థిరపడకపోయినా, కొందరు చదువులు కొనసాగి స్తూనే ఉన్నా, మరికొందరు కొత్త ఉద్యోగాల్లో తలమునకలవుతున్నా "మన కేజీబీవీ రోజులు మళ్లీ గుర్తు చేసుకుందాం" అన్న ఆలోచనే వారిని మళ్లీ ఒకే వేదికపైకి తీసుకొచ్చింది.

### వాట్సాప్ నుంచి వెలుగుమట్ల వరకూ...

కొన్ని చిన్ని చిన్ని సందేశాలు ఫోన్లో పలకరింపులు ఓ వాట్సాప్ గ్రూప్. అదే వారందరినీ ఒకే తీగలా మళ్లీ కట్టిపడేసింది. ఆ పిలుపుతో శనివారం వెలుగుమట్ల పార్కులో కలుసుకున్న కేజీబీవీ విద్యార్థినులు మళ్లీ చిన్నారుల్లా గడిపారు. జ్ఞాపకాలలో మునిగి పంచుకున్న చిన్న చిన్న సంఘటనలు, ఆటపాటలు, ఒకరిపై ఒకరు వేసుకున్న సరదా జోకులతో అందరి కళ్లల్లోనూ ఆనందం వెల్లివిరిసింది.

### గురువులకు కృతజ్ఞత

తమ జీవితానికి మార్గదర్శకులైన గురువులను కలిసి సత్కరించడం ఆ స్నేహభావ సమ్మేళనానికి మరింత ప్రత్యేకతను తెచ్చింది. శాలువాలు కప్పి "మా ఎదుగుదల వెనుక ఆశీస్సులే ప్రధాన కారణం. మీ ఋణం ఎప్పటికీ తీర్చలేం" అంటూ కృతజ్ఞతాభావాన్ని వ్యక్తం చేశారు. గురువుల ఆశీస్సులు ఎల్లవేళలా తమతో ఉండాలని కోరుకున్నారు.

### అరుదైన కలయిక...

సాధారణంగా స్నేహితుల కలయికలు చాలా కాలం తరువాతే జరుగుతుంటాయి. కానీ జీవిత ప్రయాణం మొదలైన ఏడేళ్లకే తిరిగి కలుసుకోవడం, బాల్య జ్ఞాపకాలను పంచుకోవడం, గురువులకు కృతజ్ఞత తెలపడం ఖమ్మం కేజీబీవీ విద్యార్థినుల ఈ కలయిక నిజంగా ఒక అరుదైన, హృదయాన్ని తాకే ఘటనగా నిలిచింది.

## శ్రీ చైతన్య స్కూల్ మామిళ్లగూడెం బ్రాంచ్ లో టీచర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు



ఖమ్మం (సూర్య బ్యూరో): మామిళ్లగూడెం శ్రీ చైతన్య స్కూల్ బ్రాంచ్లో టీచర్స్ డే వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులను అభినందిస్తూ చప్పట్లతో ఉత్సాహపరిచారు. అలాగే పూలు చల్లుతూ తమ గౌరవాన్ని వ్యక్తం చేశారు. శ్రీ చైతన్య యాజమాన్యం ఉపాధ్యాయులందరికీ బహుమతులు, మోమెంటోలు అందజేసి ఘనంగా సత్కరించారు. ఉపాధ్యాయులు టీచర్స్ డే ప్రాముఖ్యతపై చర్చించి, తమ భావాలను పంచుకున్నారు. ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ఆనందోత్సాహాలతో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య,ఏజీఎం చేతన్,ప్రిన్సిపల్ నీరజ, ప్రీ ప్రైమరీ కోఆర్డినేటర్ గౌతమి,డీమ్ ఉమా ప్రైమరీ ఇన్చార్జ్ రేణుక ప్రీ ప్రైమరీ ఇన్చార్జి గీత మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



# సింగరేణి కాంటాక్ట్ కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి

## – పి ఎస్ సి డబ్ల్యూ యు కొత్తగూడెం రీజియన్ అధ్యక్షులు అమర్లపూడి శరత్

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

సింగరేణి కాంటాక్ట్ కార్మికులకు వేతన ఒప్పందాలను అమలు చేయాలని, ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి సర్కార్ ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ పి ఎస్ సి డబ్ల్యూయు కొత్తగూడెం రీజియన్ అధ్యక్షులు అమర్లపూడి శరత్ ప్రభుత్వాని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సింగరేణి కోటర్స్ లో జరిగిన జనరల్ బాడీ నిర్వహిచి చలో ప్రజాభవన్ కార్యక్రమం పోస్టర్స్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 20 నెలల గడుస్తున్నా కాంట్రాక్టర్ ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా నెరవేర్చలేదని, కనీసం ఒప్పందాన్ని కూడా అమలు చేయలేదని వరున్నారు. సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు ప్రభుత్వ ఖజానా నుంచి అవసరం లేదని వేతనాలు ఒప్పందం అమలు చేస్తే సరిపోతుందని వారు అన్నారు. చాలా చోట్ల సింగరేణి పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ కార్మికులకు పీఎఫ్



లు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని వారు అన్నారు. 12వ తేదీన జరుగు ప్రజా భవన్ కార్యక్రమానికి కాంట్రాక్ట్ కార్మికులు వారి యొక్క దరఖాస్తులను వారే తీసుకొని కార్మికులు ఎక్కువమంది కార్యక్రమాన్ని పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో రమేష్ నరసింహారావు ప్రసాద్ కనకయ్య నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మువ్వా జన్మదిన వేడుకలు

**కల్లూరు, సెప్టెంబర్06(సూర్య న్యూస్):**



తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ శాఖ చైర్మన్ మువ్వ విజయ బాబు జన్మదిన వేడుకలు కాటేపల్లి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం కల్లూరు మెయిన్ రోడ్ లో ఘనంగా నిర్వహించారు. భారీ కేక కట్ చేసి, టపాసులు కాల్చి, స్వీట్లు పంపిణీ చేసి పండుగల నిర్వహించారు. ఈ సందర్భంగా కాటేపల్లి మాట్లాడుతూ మువ్వా అన్న జన్మదిన వేడుకలు నిర్వహించడం నా అదృష్టమని, ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా నిర్వహించామని, అనివార్య కారణాలవల్ల కుట్టు మిషన్ల పంపిణీ వాయిదా వేయడం జరిగిందని, త్వరలోనే పంపిణీ చేస్తామని అన్నారు. మువ్వ విజయన్న ఇలాంటి పుట్టినరోజు లు మారెన్నో జరుపుకోవాలని భవిష్యత్ లో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో టెలికాం డైరెక్టర్ యాస వెంకటేశ్వర్లు, కర్నాటి అప్పిరెడ్డి, ఎస్ కె సుభాని,నాగరాజు, కొత్తపల్లి వీరేందర్, సంగెపు గోపి,ఆదూరి కిరణ్ ,మతిపోగు ముఖేష్,కాంగ్రెస్ పార్టీనాయకులు,పొంగులేటి, మువ్వ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# సీపీఎం సానుభూతిపరుడు లక్ష్మయ్య మృతి.... నివాళులర్పించిన నున్నా

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**

ఖమ్మం రూరల్ మండలంలోని తెల్దారుపల్లి గ్రామానికి చెందిన సీపీఎం సానుభూతిపరుడు మల్లెబోయిన లక్ష్మయ్య(66) అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం సాయంత్రం మృతి చెందారు. లక్ష్మయ్య మృతదేహాన్ని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు,మండల కార్యదర్శి ఉరడీ సుదర్శన్ రెడ్డి,జిల్లా నాయకులు తమ్మినేని కోటేశ్వరరావు శనివారం సందర్శించి లక్ష్మయ్య మృతదేహంపై ఎర్రజెండా కప్పి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మృతునికి భార్య మహాలక్ష్మి,ఇద్దరు కుమారులు ,ఓ కుమార్తె ఉన్నారు. పెద్ద కుమారుడు రామకృష్ణ డివైఎఫ్ఐలో పనిచేస్తున్నారు. లక్ష్మయ్య మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించిన వారిలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు నండ్ర ప్రసాద్,రైతు సంఘం మండల కార్యదర్శి ప్రతాపనేని వెంకటేశ్వర్లు,సీపీఎం నాయకులు మడిపల్లి వెంకన్న,జక్కంపూడి కృష్ణ,యర్రా నాగరాజు, పగిడిపల్లి



ఉపేందర్,వెంకట్రావు,మల్లెబోయిన రాజశేఖర్,సందేశ్,సోషల్ మీడియా ఇన్చార్జ్ బోడపట్ల కార్తీక్,గజ్జి పట్టాభి,బోళ్ళ గురునాథం,అవిరేణి బాబీ,గుంటి వెంకన్న,ప్రముఖ న్యాయవాది మల్లెబోయిన వలరాజు,దొడ్డ వెంకటప్పయ్య తదితరులు ఉన్నారు.

# శ్రీశ్రీశ్రీ దక్ష ప్రజాపతి శాలివాహన సొసైటీ మరియు శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా గురుపూజోత్సవం

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:**



సాయంత్రం 08:00 గంటలకు మయూరి సెంటర్లో గల ఎస్. వి కం టి ఆసుపత్రి నందు శ్రీశ్రీశ్రీ దక్ష ప్రజాపతి శాలివాహన సొసైటీ మరియు శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురుపూజోత్సవం సందర్బంగా టీచర్ల కు సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ రాష్ట్ర నాయకులు వర్కింగ్ ప్రెసిడెంట్ కానుగుల రాధాకృష్ణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విద్యాభివృద్ధి కి పాటు పడాలని తద్వారా కుమ్మర కుల అభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ అధ్యక్షులు డాఎం దరిపల్లి కిరణ్ మాట్లాడుతూ కుమ్మరి కులంలో పుట్టిన ప్రతి ఒక్కరూ విద్య పరంగా ఎదగాలని ప్రతిష్టాత్మకమైన ఐఐటి, ఐఐఎం చదువుకునే కుమ్మరి కులస్తుల విద్యార్థిని విద్యార్థులకు ఏ ఆర్థిక సహాయం కావాలన్నా శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ చేయూతనిస్తుందని తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీ శ్రీ శ్రీ దక్ష ప్రజాపతి శాలివాహన సొసైటీ అధ్యక్షులు తిగుళ్ల వెంకటరమణ మాట్లాడుతూ విద్యను అందరికి చేరే లక్ష్యం తో ముందుకు వెళ్ళాలని చదువుకు సంబంధించిన విషయాలు వాట్సాప్ లేదా సోషల్ మీడియా ద్వారా విద్యార్థిని విద్యార్థులకు చేరవేయాలని టీచర్లనీ కోరారు. ఈ సందర్భంగా శ్రీశ్రీశ్రీ దక్ష ప్రజాపతి శాలివాహన సొసైటీ మరియు శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ ఖమ్మం జిల్లా కమిటీ వారు సన్మాన గ్రహీతలకు శాలువా మరియు పుష్పగుచ్చం ఇచ్చి సన్మాన కార్యక్రమం నీ గణంగా నిర్వహించినారు. ఈ సందర్భంగా ముఖ్య సన్మాన గ్రహితగ విచ్చేసిన పెద్దలు పాలవెల్లి అమృత రావు వారి శిష్యులు డాఎం దరిపల్లి కిరణ్ శిరస్సు వంచి పాదాభివందనం చేశారు.

**సన్మాన గ్రహీతలు:**

1)సిలివేరు లక్ష్మి – ఎస్. జి. టి , 2)బొడ్డుపల్లి వేణు – మ్యాథ్స్, 3)డాఎం దరిపల్లి కిరణ్ – కంప్యూటర్ సైన్స్, 4)బొమ్మనపల్లి నాగేశ్వరావు – తెలుగు, 5)బొడ్డుపల్లి రవి – ఫిజిక్స్ , 6)కొలిచలం ఉపేందర్ రావు – కంప్యూటర్, 7)పాలవెల్లి అమృతరావు – సోషల్, 8)అవునూరి అశోక్ – మ్యాథ్స్ , 9)శాతరాజుపల్లి జాని – జోలజీ, ఈ కార్యక్రమంలో శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు కానుగుల రాధాకృష్ణ, శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ ఖమ్మం జిల్లా, అధ్యక్షులు DARE విద్యాసంస్థల అధినేత డాఎం దరిపల్లి కిరణ్, శ్రీశ్రీశ్రీ దక్ష ప్రజాపతి శాలివాహన సొసైటీ అధ్యక్షులు తిగుళ్ళ వెంకటరమణ, ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు నాంపల్లి పాపారావు, సొసైటి ప్రధాన కార్యదర్శి ఇల్లాసాగర్ ప్రసాద్, ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి మొగ్గిచర్ల వెంకటేష్, ట్రెజరర్ కొలిచలం చిరంజీవి, సొసైటి ఉప అధ్యక్షులు కాంపాటి హనుమంతరావు, ట్రస్ట్ ఉప అధ్యక్షులు కాంపాటి రమేష్, ట్రస్ట్ యువత రాచర్ల రాజు, సంయుక్త కార్యదర్శి గుమ్మిడెల్లి సైధరావు, ప్రసార కార్యదర్శి దరిపల్లి భాస్కర్, విద్య విభాగం అవునూరి అశోక్, మీడియా విభాగం శాతురాజుపల్లి చందు మరియు తధితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కార్మికనేత తీగల క్రాంతి జన్మదిన వేడుకలు



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

స్థానిక సింగరేణిలో శనివారం జే.వి.ఆర్ ఓసి , కిష్టారం ఓసి , జే.వి.ఆర్ సి.హెచ్.పి లలో ఐఎన్టియూసి ఫిట్ కార్యదర్శిలు రామారావు , బాలాజీ , నాగేశ్వరరావు ల ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా వైస్ ప్రెసిడెంట్ రజాక్ పాల్గొని బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్ ను శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రజాక్ మాట్లాడుతూ యూనియన్ నాయకుడు క్రాంతి సింగరేణిలో జరిగిన గుర్తింపు సంఘం ఎన్నికల్లో యూనియన్ గెలుపు కోసం సత్తుపల్లిలో కీలక పాత్ర పోషించారని , ఎప్పటికప్పుడు కార్మిక క్షేత్రంలో కార్మికులతో ఎల్లప్పుడు అందుబాటులో ఉండి కార్మిక సమస్యల పరిష్కారానికి కృషి చేసే నాయకుడు అని అభినందించారు. భవిష్యత్తులో కార్మిక క్షేత్రంలో ఇంకా ఎన్నో ఉన్నతమైన పదవులు అధిరోహించాలని ఐ.ఎన్.టి.యు.సి యూనియన్ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ బ్రాంచ్ నాయకులు నాగ ప్రకాష్ , సీతారామరాజు , చిలక రాజయ్య ఫిట్ సెక్రటరీ , పి.వి.కే , అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ కోటి , పొట్టి కిరణ్ , రషీద్ , అఫ్రోజ్ , నజీర్ , డి శ్రీనివాస్ , బాజీ , రఫీ , మురళి , రాజేందర్ , రాంబాబు , ఈర్ల నాగేష్ , డి.రమేష్ , రిషి , జి.రమేష్ , చార్లెస్ , నరసింహారావు , షట్రక్ బాబు , అంజి ఇతర ముఖ్య నాయకులు , ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఏం ఈ ఓ ఎన్. రాజేశ్వరరావుకు ఘనా సన్మానం

## – అభినందనలు తెలిపిన జిల్లా కలెక్టర్ అనుదీప్, శ్రీజ .



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

గడచిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో 100% ఫలితాలతో మంచి విజయం సాధించిన సత్తుపల్లి మండల పరిధిలోని కాకర్లపల్లి ఉన్నత పాఠశాల కారణంగా ప్రధానోపాధ్యాయులు ఎన్ రాజేశ్వరరావు కి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి , శ్రీజ చే ఘన సన్మానం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ అట్టడుగు వర్గాల నుంచి వచ్చే విద్యార్థులకు అంకితభావంతో కృషిచేసి మెరుగైన ఫలితాలు సాధించడంలో విశేష ప్రయత్నం చేసిన తన పాఠశాల ఉపాధ్యాయులకు ఈ విజయం చెందుతుందని, 100% ఫలితాలు తో పాటుగా ఎన్ఎంఎంఎస్ లో సీట్లు సాధించి, విద్యార్థుల యొక్క సత్తా, వారి కృషిని తెలుపుతుందని తెలియజేశారు. ఈ విజయపరంపర ఇకముందు కూడా కొనసాగుతుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులను, ఉపాధ్యాయులను గ్రామ పెద్దలు మరియు మండల ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు అందరూ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

# పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిపుష్టికి చర్యలు...

-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, -పరిసరాల పరిశుభ్రత, సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలి

-వర్షాకాలం దృష్ట్యా ఆరోగ్య కేంద్రాల్లో వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలి

-ముస్తఫానగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిపుష్టికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శనివారం స్థానిక ముస్తఫానగర్ లోని పట్టణ ఆర్యోగ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓపి సేవలు, ఐపీ సేవలు, డ్రగ్ స్టోర్ లను పరిశీలించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా నిరంతరం అందుబాటులో ఉండేలాగా వైద్యులు, సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని అన్నారు. పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో సిబ్బంది, మందులు, వనరుల కల్పన కు చర్యలు తీసుకోవాలని, పట్టణ ఆరోగ్య కేంద్రాలు సమర్థవంతంగా పనిచేస్తే, ప్రజలకు దగ్గర్లో వైద్య సేవలు అందడంతో పాటు, జిల్లా కేంద్ర ఆసుపత్రికి రోగుల తాకిడి తగ్గుతుందని అన్నారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవల గురించి నేరుగా పేషెంట్లను అడిగి తెలుసుకున్నారు. ఏ ఊరు నుండి వచ్చినది, వచ్చి ఎంత సమయం అయింది, సమస్య ఏమిటి అని అడిగి తెలుసుకున్నారు. రోజుకు ఎన్ని ఓ.పి. లను చూస్తున్నది, గర్భిణిలకు ప్రత్యేక సేవలు, సాధారణ కాన్పులకు ఏలాంటి చర్యలు తీసుకుంటున్నారని వైద్యులను అడిగి తెలుసకున్నారు. ఐపి ఎంత మంది, ఏ ఏ వ్యాధులకు ఎక్కువగా వస్తున్నది అడిగారు. అత్యవసర మందులు సరిపోను స్టాక్ ఉండాలని, అవసరంసైన మందులకు వెంట వెంటనే ఇండెంట్ పెట్టాలని అన్నారు. కుక్క, పాము కాటు మందుల లభ్యతను అడిగి తెలుసుకున్నారు. ఎక్కువగా అవసరమయ్యే మందులు నిల్వ ఉండేలా చూడాలన్నారు. రోగులు మందులు బయట కొనుక్కునే పరిస్థితి రావద్దన్నారు. ఏఎన్ఎం, ఆశాలు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కొరత లేకుండా చూడాలన్నారు. కావాల్సిన ఏఎన్ఎం, ఆశాల గురించి, వైద్య సేవలు అందుబాటులో లేని ప్రాంతాలను గుర్తించి, అక్కడ క్రొత్త ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. వర్షాకాలం సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. ఎంసిహెచ్, ఎన్సీడి, ఇడిడి రిజిస్టర్ లను పరిశీలించారు. టిబి సాంపిల్స్ కలెక్షన్స్ గురించి, ఎంతమందికి పరీక్షలు చేసింది అడిగి తెలుసు కున్నారు. పట్టణ ఆరోగ్య కేంద్ర పరిధిలో నమోదైన గర్భిణులను సకాలంలో వైద్య పరీక్షలు చేయించుకొనేలా చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుతున్న సేవల గురించి అవగాహన కల్పించి, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు చేయించుకొనేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పట్టణ సామాజిక ఆరోగ్య కేంద్ర భవన పరిస్థితి ని, ఏమైనా మరమ్మత్తులు అవసరమున్నది అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా వైద్యాధికారులు డా. కె. రమేష్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న డిఎస్. నాగేశ్వరరావు



**ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్:**
గురుపూజోత్సవం సందర్భంగా ఐటీడీఏ భద్రాచలం గిరిజన భవన్ లో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంలో ఏన్కూరు మండలం ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల మూల పోచారం పాఠశాలలలో తెలుగు భాషోపాధ్యాయులుగా పనిచేస్తున్న డిఎస్. నాగేశ్వరరావు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును బి.రాహుల్ ఐఏఎస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ భద్రాచలం, డిప్యూటీ డైరెక్టర్ మణెమ్మ వారి చేతులు మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడు, ఫిబ్రవరి 1994 నా గిరిజన సంక్షేమ శాఖలో మొదటి నియామకం పొంది ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల ఇర్సులాపురం, రేలకాయలపల్లి,మూల పోచారం పాఠశాలల్లో పనిచేస్తూ 31 సంవత్సరాలు సర్వీస్ పూర్తి చేసుకున్నానని, గిరిజన మన్య ప్రాంతంలో గిరిజన విద్యార్థుల కోసం అహర్నిశలు శ్రమిస్తూ నూరు శాతం ఫలితాలు సాధించడంలో కృషి చేస్తూ విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే అవకాశం నాకు కలిగినందుకు అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొన్నారు.నేను బోధించే సబ్జెక్టులలో నూరు శాతం ఫలితాలు సాధిస్తూ గిరిజన సంక్షేమ శాఖ ప్రాజెక్టు ఆఫీసర్ లచే, డిప్యూటీ డైరెక్టర్ భద్రాచలం, ఖమ్మం వారిచే సన్మానాలు ప్రశంసలు పొందడం వలన నాపై మరింత బాధ్యతను పెంచిందని పేర్కొన్నారు.జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కావటం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, నాలుగో తరగతి ఉద్యోగస్తులు, శ్రేయోభిలాషులు విద్యార్థిని, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

# జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యాయ అవార్డు అందుకున్న వై. ప్రభాకర్




**మధిర, సూర్య మేజర్ న్యూస్ :**
జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఖమ్మం కలెక్టర్ కార్యాలయంలో శనివారంనిర్వహించిన కార్యక్రమంలో మధిర మండల విద్యాశాఖ అధికారి మధిర పట్టణ టీవీఎం పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై. ప్రభాకర్జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యాయ అవార్డును జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీజ చేతుల మీదుగాఅవార్డును అందుకున్నారు . వై ప్రభాకర్ గతంలో రెండు మూడు మండలాలకు విద్యాశాఖ అధికారిగా పనిచేస్తూ మరెన్నో పాఠశాలలకు ప్రధానోపాధ్యాయునిగా ఉంటూ ఆయా పాఠశాలల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులను విద్యార్థినీ విద్యార్థులను సరైన పద్ధతిలో మంచి విద్యార్థులుగా తీర్చిదిద్దటంలోను,పరీక్షల్లో ఉత్తమ ఫలితాలను సాధించడంలోను ఎంతో కృషి చేశారు. ప్రస్తుతం పని చేస్తున్న మధిర పట్టణంలోని మెయిన్ రోడ్ లో గల తేళ్ల వసంతయ్య మెమోరియల్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయని పనిచేస్తూ గడిచిన విద్యా సంవత్సరంలో ఉత్తమ ఫలితాలను సాధించినందుకు గాను ఆయనకు జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యాయులుగా అవార్డు ఇచ్చి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఈఓ ప్రభాకర్ మాట్లాడుతూ ఈ అవార్డు తన బాధ్యతను మరింతపెంచిందన్నారు. మరింతమంది విద్యార్థులను ఉన్నతులుగాతీర్చిదిద్దడం తన ధ్యేయంగా పని చేస్తామన్నారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయుడు వై. ప్రభాకర్ ని అభినందించారు.యూటీఎఫ్ నాయకులు తాడి శ్రీనివాస్, డీశ్రీనివాసరావు, గంటి వీర్రాజు, ఎస్టీయూ నాయకులుకూచి వీర రాఘవులు, ప్రధానోపాధ్యాయులు వీ రమణ,ముంగర వెంకటరాజు తదితరులు ఆయనకు అభినందనలు తెలిపారు.

# త్రిబుల్ ఐటీ సీట్లు సాధించిన పూర్వ విద్యార్థులకు అభినందన





**వైరా రూరల్(సూర్య న్యూస్):-**
మండల పరిధిలోని రెబ్బవరం గ్రామ బీసీ కాలనీలో గల మండల పరిషత్ పాఠశాలలో విద్యనభ్యసించి త్రిబుల్ ఐటీ సీట్లు సాధించిన విద్యార్థులను ఇద్దరు విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ,స్థానిక కాలనీవాసులు శనివారం సత్కరించారు.పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థులు తిరుమల దాసు మాధురి(572), సిరిగిరి మేఘన (574)లకు బాసర త్రిబుల్ ఐటీ లో సీట్లు వచ్చాయి. వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రకాశం, ఏఏపిసి చైర్మన్ కొత్త లక్ష్మి అభినందించి శాలువాతో సత్కరించి మెమొం టో, ఆక్స్ఫర్డ్ డిక్షనరీలను బహుమతులుగా అందజేశారు.వీరితోపాటు స్థానికులు,విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.అనంతరం చిన్న కాలనీ నుండి ఇద్దరు విద్యార్థులు బాసర త్రిబుల్ ఐటీ సీట్లు సాధించడాన్ని వక్తలు కొనియాడి సీట్లు పంపిణీ చేశారు.స్థానిక ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సుధాకర్,బాలాజీ, పాఠశాల విద్యార్థులు సిబ్బంది తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు సన్మానం



**కల్లూరు సెప్టెంబర్06(సూర్య న్యూస్):**
భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం పురస్కరించుకుని ఉపా ధ్యాయ దినోత్సవ సందర్భంగా ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు ఆదేను సారం జిల్లావ్యాప్తంగా అన్ని మండలాలలో ఆర్యవైశ్య మండల అధ్యక్షులు, గ్రా మ అధ్యక్షులు, ఆర్యవైశ్య సభ్యులు ఆయా మండలాల్లో ఆర్యవైశ్య ఉపా ధ్యాయులను ఘనంగా సన్మా నించారు. అందులో భాగంగా శనివారం ఆర్యవైశ్య కళ్యాణ మండప ంలో విశ్రాంత ఉపాధ్యాయులు సముద్రాల పుల్లారావు, దార రామా రావులను జిల్లా మహాసభ అధ్యక్షులు పసుమర్తి చందర్రావు ,ఆర్యవైశ్య మహిళలు శాలువాతో సన్మానించి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఆర్యవైశ్య ఉపాధ్యా యులను సన్మానించినందుకు సంతోషంగా ఉందని,పిలుపు ఇచ్చిన వెంటనే స్పందించిన ఆర్యవైశ్య మండల అధ్యక్షులు వారి పరిధిలో గల ఉపాధ్యాయులను సత్కరించడం జరిగింది అని అన్నారు.ఈ కార్యక్రమంలో కల్లూరు మండల ఆర్యవైశ్య సభ్యులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గణనాథుడి లడ్డూవేలం పాట 90వేలు







**ఖమ్మం సూర్యా టౌన్ న్యూస్**
స్థానిక ఖమ్మం మధురానగర్ 7వ లైన్ లోని విజన్ పార్క్ వుడ్ అపార్ట్మెంట్స్ నందు జరుగు తున్న 8వ వార్షిక గణపతి నవరాత్రి ఉత్సవాల్లో జరిగిన గణపతి లడ్డు వేలం పాట లో అపార్ట్మెంట్ వాసి, యస్ బి ఐ టి అకాడమిక్ డైరెక్టర్ డా. అర్జా వీర వెంకట శివ ప్రసాద్ దంపతుతులు రు. 90,000 /-లకు, స్వామి వారి శేష వస్త్రాలను శ్రీ. పి. తేజేశ్వర రావు దంపతులు రు. 61 16/- లకు దక్కించుకున్నారు. అధిక సంఖ్యలో కుటుంబ సభ్యులు పాల్గొన్న ఈ వేలం పాటను అపార్ట్మెంట్ పాలకవర్గం మైలవరపు కృష్ణ మూర్తి, కీసర వెంకటేశ్వర రావు, ఏ. లక్ష్మీనారాయణ, షఫీ, నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అపార్ట్ మెంట్ వాసులు పాల్గొన్నారు.

# కొమ్ముగూడెం గ్రామ పంచాయతీ నిధుల అవకతవకలపై విచారణ చేయండి

## –డీపీఓ కు ఫిర్యాదు చేసిన బిజిబిపిఎస్ జిల్లా అధ్యక్షులు దుర్గాప్రసాద్

**జూలూరుపాడు ,సూర్య(మేజర్ న్యూస్) –**

మండలంలోని కొమ్ముగూడెం గ్రామ పంచాయతీలో కేంద్ర,రాష్ట్ర ప్రభు త్వాల నిధుల అవకతవలపై విచారణ జరిపించాలని శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి కి భారతీయ గోర్ బంజారా పోరాట సమితి ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు బానోత్ దుర్గాప్రసాద్ నాయక్ ఫిర్యాదు చేసారు.కొమ్ముగూడెం గ్రామపంచాయతీ సంబంధించి 01-01-2020 నుండి 31-01-2025 గ్రామపంచా యతీ పరిధిలో జరిగిన పనులకు సంబంధించి లావాదేవీలపై సమగ్ర విచారణ జరిపించాలని డీపీఓ ను కోరారు. దుర్గాప్రసాద్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో పనులను చేయకుండా చేసినట్లు బిల్లులు సృష్టించి ప్రభుత్వ ధనాన్ని కాజేసారని ఆరోపించారు



.గ్రామ పంచాయతీ కార్యాలయం సిబ్బంది గ్రామ సభ తీర్మానం లేకుండా.. వార్డు మెంబర్లకు తెలియకుండా బిల్లులు సమర్పించి ప్రభుత్వ ధనాన్ని ఆక్రమంగా స్వహ చేసి అవినీతికి పాల్పడ్డారని పేర్కొన్నారు .గ్రామపంచాయతీలో కంప్యూటర్ ఆపరేటర్, స్కూల్ స్లీపర్లు,గ్రీన్ అంబాసిడర్ లేకున్నా.. ఉన్నట్లుగా వారి పేర్లపై వేతతనాలు ఇచ్చినట్లు చూపిస్తున్నారని తెలిపారు. పంచాయతీ పరిధిలో బ్లీచింగ్ పౌడర్ చల్లకుండానే లక్షల రూపాయలు బిల్లులు చేయించుకున్నారని,పారిశుద్ధ కార్మికులు ఉన్నా..ప్రవేట్ వ్యక్తుల పేరుతో జీతాలు ఇచ్చినట్లు బిల్లులు చేసారని తెలిపారు. కొమ్ముగూడెం గ్రామ పంచాయతీలో జరిగిన అవకతవకలపై జిల్లా పంచాయతీ అధికారి క్షేత్ర స్థాయిలో పర్యటించి విచారణ చేపట్టాలని దుర్గాప్రసాద్ కోరారు.

# భళా భళా వినాయక

**లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్ )–**



కొత్తగూడెం పట్టణంలోనీ ప్రగతి నగర్ లో చిన్న పిల్లలు చేసిన వినాయక ఊరేగింపు స్థానికులను సంబరపరిచింది. పిల్లలు ఆడుకునే కారు బొమ్మలో చిన్నపాటి వినాయక విగ్రహాన్ని పిల్లలందరు కలిసి ఆవుల రాజ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రగతి నగర్ అంత తిరుగుతూ శోభయాత్రకు బయలుదేరారు.. పిల్లల భక్తి స్వభావాన్ని చూసి అందరిని ఆశ్చర్యపరిచింది.

# వెళ్లి రావయ్య - బొజ్జ గణపయ్య..

## –వైభవంగా వినాయక శోభాయాత్ర....



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–**

తొమ్మిది రోజులు పాటు భక్తుల విశేష పూజలు అందుకున్న గణనాథులు శనివారం గంగమ్మ ఒడిలోకి చేరారు. ఈ సందర్భంగా నిర్వహించిన శోభాయాత్ర శోభాయానమానంగా వైభవంగా సాగింది. ప్రత్యేకంగా అలంకరించిన వాహనాలపై వినాయకులను ఉంచి యువత నృత్యాలు చేస్తూ కోలాటాలు వేస్తూ, జై గణేశా– బై బై గణేశా అంటూ నినాదాలు మధ్య బాణా సంచ్చా కాలుస్తూ రంగులు జల్లుతు, నిమజ్జన్నకు తరలించారు పోయిరా గణపయ్య అంటూ ఘనంగా వీడ్కోలు పలికారు. మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో వినాయక శోభాయాత్ర అత్యంత వైభవంగా సాగింది. భక్తుల కరతాల ధ్వనులు నృత్యాలు గ్రామాల్లో సందడి నెలకొంది.

# దాతృత్వం చాటుకున్న ఏపూరి

**కల్లూరు సూర్య న్యూస్ సెప్టెంబర్ 6 :**






మండలపరిధి లింగాల గ్రామానికి చెందిన ఏపూరి చంటి (గణేష్) తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు జన్మదిన సందర్భంగా స్ఫూర్తి ఫౌండేషన్ వారికి ఒక పలక ఒక బలపం ఒక పుస్తకం లో బాగంగా మన లక్ష్యం ఒక లక్ష పుస్తకాలు కార్యక్ర మానికి ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు అందించమని 50 నోటుబుక్స్ 50 కలర్ పెన్సిల్ బాక్స్ లు, 50 పెన్నులు స్ఫూర్తి ఫౌండేషన్ కార్యాలయము నందు ఫౌండేషన్ సభ్యులు వరకా రామారావుకి అందజేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు వీరి దాతృత్వానికి స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ వుయ్యూరి శ్రీవ్యాల్ వాలంటీర్లు కృతజ్ఞతలు తెలిపారు.

# ఉరి వేసుకుని వ్యక్తి మృతి

## –కుటుంబ కలహాలే కారణమా..?

## –పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

**చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–**



కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘ టన శనివారం మండలంలో తిరిగింది. ఇందుకు సంబం ధించిన పోలీసులు, బంధు వులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని రుద్రంపూర్ గ్రామపంచాయతీ పరిధిలోగల ఎర్రగడ్డ ప్రాంతానికి చెందిన దొంతర బోయిన కామేశ్వరరావు (42) కుటుంబంలో కలహాల నేపథ్యంలో తీవ్ర మానసిక ఒత్తిడి లోనై మనస్థాపనతో ఇంట్లో ఫ్యానుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. ఈ కుటుంబ గొడవల కారణంగా గతంలో భార్య భర్తల కు టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో కౌన్సిలింగ్ కూడా నిర్వహించారు. అయినా భార్య భర్తల మధ్య మార్పు రాలేదు. మృతుడికి ఒక కుమార్తె. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలిస్తున్నట్లు టూ టౌన్ ఎస్ఐ కిషోర్ తెలిపారు.

# అనారోగ్యంతో వీఆర్ఏ మృతి!



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

కామేపల్లి మండలం పొన్నెకల్లు గ్రామంలో వీఆర్ఏ గా విధులు నిర్వహిస్తున్న మాలపోతు వీరస్వామి వయసు 69 సంవత్సరాలు. అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయన భౌతికాయాన్ని మండల తహసిల్దార్ సిహెచ్ సుధాకర్ సందర్శించి సంతాపం తెలిపినారు.

# తహసిల్దార్ ఎదుట హాజరు



**కల్లూరు సూర్య న్యూస్ సెప్టెంబర్ 6 :**

మండల పరిధి వెన్నవల్లి గ్రామానికి చెందిన మత్తి గోపాల్ రావు గ్రామంలో వినాయక నిమజ్జనాలు ఉన్నందున, శాంతి భద్రతలకు విఘాతం కలిగే విధంగా వాట్సాప్ సోషల్ మీడియాలో రెచ్చగొట్టే విధంగా పోస్ట్ చేసిన మత్తి గోపాలరావు పై కేసు నమోదు చేసి సత్ప్రవర్తన కొరకు మండల తహసిల్దార్ ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ ముందు శనివారం హామీ తీసుకున్నట్లుగా తాసిల్దారు ఎదుట హాజరు పరిచినట్లు స్థానిక ఎస్సై డి హరిత తెలిపారు పండుగలు సందర్భంగా మండలంలో అందరూ భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని దురుద్దేశ పూర్వకంగా సోషల్ మీడియాలో కానీ ఇతర సామాజిక మాంధ్యమాల్లో ఉద్దేశ్య పూరిత రెచ్చగొట్టే పోస్ట్ చేసే వారి పై కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించడం జరిగినది ఇట్టి విషయాలలో ఎంతటి వారైనా చట్టానికి సమానమేనని ఆమె తెలిపారు.

# మద్దిశెట్టి విజయలక్ష్మి పార్థివదేహానికి నివాళులర్పించిన వెంకటరెడ్డి



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –**

మండలంలోని పాపకొల్లు గ్రామానికి చెందిన మద్దిశెట్టి విజయలక్ష్మి అనారోగ్యంతో మరణించారు.ఆమె మరణించిన సమాచారం తెలిసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు,జూలూరుపాడు సొసైటీ మాజీ చైర్మన్ లేళ్ల వెంకట రెడ్డి విజయలక్ష్మి భౌతిక దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు.ఆమె మరణం పట్ల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి,సంతాపాన్ని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు వెంగన్నపాలెం మాజీ ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూదన్ రావు,మండల నాయకులు వేల్పుల నరసింహారావు, యాస రోశయ్య, అమృనాయక్, సత్యనారాయణ, ధర్మరాజుల సత్యనారాయణ, ధారావత్ రమేష్ , వంశీ, కొమ్మినేని నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# జవ్వాజీ ఆశయాలను కొనసాగిద్దాం

### తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు, జాతీయ కన్వీనర్



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్) –** గిరిజన హక్కులు, చట్టాల కోసం పోరాడిన తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి జవ్వాజీ లక్ష్మీనారాయణ ఆశయాలను కొనసాగించినప్పుడే ఘనమైన నివాళిని అర్పించిన వారమవుతామని తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్, తుడుందెబ్బ జాతీయ కన్వీనర్ రమణాల లక్ష్మయ్య అన్నారు. శనివారం జవ్వాజీ లక్ష్మీనారాయణ 7వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం తుడుం దెబ్బ జిల్లా ఉపాధ్యక్షులు వజ్జ ఎర్రయ్య అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో వారు మాట్లాడుతూ జవ్వాజీ లక్ష్మీనారాయణ 1996 నుండి తుడుందెబ్బలో పనిచేసి 2018 సెప్టెంబర్ 6న తుది శ్వాస విడిచారని అన్నారు. ఆదిలాబాద్ నుంచి శ్రీకాకుళం వరకు గిరిజనులను చైతన్య పరుస్తూ అనేక ఉద్యమాలలో కీలక పాత్ర పోషించారని అన్నారు. ఈ ప్రాంతంలో గిరిజనులతో పాటు గిరిజనేతరుల సమస్యల పరిష్కారంలో ముందుండేవారని అన్నారు. మండల స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ప్రభుత్వ విధానాలపై తీవ్రస్థాయిలో ఉద్యమాలను నడిపించిన వ్యక్తి అని అన్నారు. రాజకీయ పదవులు ఆశించకుండా ఆదివాసి గిరిజన ప్రజల బతుకుదెరువు కోసం పోరాడి ఆదివాసి గిరిజన ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచాడని అన్నారు. భౌతికంగా జనం మధ్య లేకపోయినా ఆయన ఉద్యమాలు పోరాట స్ఫూర్తితో ఆయన అడుగుజాడల్లో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ పాయం సత్యనారాయణ, తుడుందెబ్బ రాష్ట్ర కన్వీనర్ కబ్బాకుల శ్రావణ్ కుమార్, తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంపిడి వెంకటేశ్వర్లు, వట్టం కన్నయ్య, కొడెం వెంకటేశ్వర్లు, పెండేకట్ల యాకయ్య , జవ్వాజి లక్ష్మీనారాయణ సతీమణి కౌసల్య, తుడుం దెబ్బ జిల్లా నాయకులు పూనెం శ్రీనివాస్, సిపిఐ ఎంఎల్ (న్యూ డెమోక్రసీ) నాయకులు ఆవునూరి మధు, ముక్తి సత్యం, కోరం సీతారాములు, సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ నాయకులు పూనెం మంగయ్య, తెల్లం రాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పో%శీ%బోయిన ముత్తయ్య, తుడుం దెబ్బ మండల అధ్యక్ష, కార్యదర్శులు గోవింద నరసింహారావు, మోకాళ్ళ మహేందర్, జవ్వాజి కుమారుడు జోషి, కుటుంబ సభ్యులు బొబ్బిలి రమేష్, బొబ్బిలి నగేష్, గుండాల ఉపసర్పంచ్ మానాల ఉపేందర్, నవచైతన్య అధ్యక్షులు ఆజాద్, పాషా, మొక్క రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్విరాన్మెంటల్ ఐకాన్ అవార్డు అందుకున్న విశ్వామిత్ర చౌహాన్



**బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్) –** పర్యావరణ పరిరక్షణ కొరకు తన వంతు బాధ్యతగా కృషి చేస్తూ వాక్ ఫర్ ట్రీస్ కాన్సెప్ట్ తో గత మూడు సంవత్సరాలుగా ప్రతిరోజు మొక్కలు నాటుతున్న చిన్నారి విశ్వామిత్ర చౌహాన్ ను జర్నలిస్ట్ దినోత్సవం సందర్భంగా బుర్గంపాడు ప్రెస్ క్లబ్ వారి ఆధ్వర్యంలో పలు రంగాల్లో సమాజ సేవలు చేస్తున్న వారిని గుర్తించి అవార్డులు ప్రధానం చేయడం జరిగింది. ఈ అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో నిర్వాహకులు ప్రకృతి ప్రేమికుడు విశ్వామిత్ర చౌహాన్ ను జబర్దస్త్ ఫేమ్ దొరబాబు రైజింగ్ రాజు చేతుల మీదగా ఎన్విరాన్మెంటల్ ఐకాన్ అవార్డును అందించి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం ప్రకృతి ప్రేమికుడు ప్రతిరోజు మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు.

# యువ నాయకుడు పైడి సాయికుమార్‌ను సన్మానించిన గణేష్ ఉత్సవ కమిటీ



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్)–** మండల కేంద్రంలోని ఓల్డ్ ఎమ్మార్వో ఆఫీస్ వద్ద ఏర్పాటుచేసిన గణనాథుని మండపం వద్ద గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు తనయుడు, యువ నాయకుడు పైడి సాయి కుమార్ ను శాలువాతో ఘనంగా శనివారం సన్మానించారు ఈ సందర్భంగా వినాయక చవితి సందర్భంగా గణనాధుని మండపం ఏర్పాటు చేసిన నాటి నుండి గణేష్ ఉత్సవ కమిటీకి అన్ని విధాల సహాయ సహకారాలను అందిస్తూ పలు కార్యక్రమాల నిర్వహణకు చేయూతనిచ్చిన పైడి సాయి కుమార్ ను సన్మానించడం సంతోషంగా ఉందని గణేష్ ఉత్సవ సభ్యులు తెలిపారు.

# నేడు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

### చత్రపతి శివాజీ మహారాజ్ సేవా సంఘం



**కొత్తగూడెం టౌన్, సూర్య(మేజర్ న్యూస్) –** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చత్రపతి శివాజీ మహారాజ్ సేవా సంఘం, హైదరాబాద్ శంకర్ కంటి ఆసుపత్రి సంయుక్తంగా నేడు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు శనివారం నిర్వాహకులు తెలిపారు. ఈ మేరకు డిఎస్పికి ఆహ్వాన పత్రిక అందజేశారు. అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ ఆదివారం జరిగే ఉచిత కంటి వైద్య శిబిరం రైతు బజార్ పోచమ్మ తల్లి టెంపుల్ కూలీ లైన్ లో ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఈ శిబిరం కొనసాగుతుందని తెలిపారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరానికి వచ్చేవారు తప్పనిసరిగా ఆధార్ కార్డు జిరాక్స్, ప్రస్తుతము వాడుతున్న మందులు, కుటుంబ సభ్యుల ఫోన్ నెంబర్ తప్పనిసరిగా తీసుకుని రావాలన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పట్టణ గ్రామ పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చత్రపతి శివాజీ మహారాజు సేవా సంఘం కమిటీ సభ్యులు రేఖ రాజశేఖర్, పెద్దిరెడ్డి గోపిరెడ్డి, గునిగంటి చందర్, నమ్మి జగదీష్, ఏమునూరు శివ, సుంకు కనకరాజు, తెలంగాణ సురేష్, అత్తులూరి అరుణ్, వనమాల సుదర్శన్, ఠాకూర్ నారాయణ సింగ్,కరుణాకర్, ఈర్ల శ్యామ్ పిలుపునిచ్చారు.

# గడ్డి మందు సేవించి యువతి మృతి

**ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** మండల పరిధిలోని పెద్ద వెంకటాపురం పంచాయతీ దేవయ్య గుంపుకు చెందిన మడివి దేవయ్య పెద్ద కుమార్తె గంగమ్మ (17) ను తల్లిదండ్రులు గత 23వ తారీకు మేకలను తోలుకొని అడవికి వెళ్లమని తల్లిదండ్రులు చెప్పగా తను వెళ్లకపోవడంతో ఎందుకు వెళ్లలేదని తల్లిదండ్రులు మందలించారు. క్షణికావేశంలో అదే రోజు సాయంత్రం గడ్డి మందు సేవించడంతో కొత్తగూడెం ఆసుపత్రికి తీసుకువెళ్లి వైద్యం చేపించి ఇంటికి తీసుకుని వచ్చి మందులు వాడుతున్న క్రమంలో ఆరోగ్యం క్షీణించి శనివారం మృతి చెందింది. తన తండ్రి ఫిర్యాదు మేరకు ఎస్సై సోమేశ్వర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# దట్టమైన అటవీ ప్రాంతంలో రాష్ట్ర అటవీ శాఖ ఉన్నతాధికారి పర్యటన







### అటవీ సిబ్బంది గృహాలను ప్రారంభించిన పీసీసీఎఫ్ స్వర్గ

### వాగులు వంకలు ప్రవహిస్తున్నా... ఆగని పర్యటన

### హాజరైన సీసీఎఫ్, భీమ్లా నాయక్, డీఎఫ్ఓ కిష్టా గౌడ్

**మణుగూరు /అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)–** విధుల బాధ్యత, నిబద్ధత ఉంటే ఎన్ని అడ్డంకులు ఎదురైనా అనుకున్న లక్ష్యాన్ని చేరుకునే వరకు ఆగరు కొంతమంది మహానుభావులు. అదే కోవకు చెందిన వారు మన అటవీ శాఖలో దొరకటం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అదృష్టంగా భావించాల్సిందే. ఎందుకంటే పూర్తిగా ఏజెన్సీ ప్రాంతం అందులో వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నా ఈ మాత్రం లెక్క చేయకుండా ఇక్కడ సిబ్బంది కోసం నిర్మించిన ఇళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేశారు. శనివారం ఈయన తో పాటు సీసీఎఫ్, భీమ్లా నాయక్, డీఎఫ్ఓ కిష్టా గౌడ్ లు కూడా హాజరయ్యారు. అశ్వాపురం మండల పరిధిలో పూర్తి ఏజెన్సీ పరిధిలో ఉన్నా... ఏజెన్సీ గ్రామాలైన మనుబోతులపాడు, రేగులగండు, వేములూరు బీట్లు పరిధిలో సుమారు 120 హెక్టార్లను 2024–25 అటవీ శాఖ ఆర్థిక సంవత్సరంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్లాంటేషన్ ని ఆమె స్వయంగా పరిశీలించారు. వర్షా భావ పరిస్థితుల్లో ఉన్నప్పటికీ ఈ ప్రాంతంలో సరైన రహదారులు లేక వాహనాలు నడపటానికి వీలు లేకుండా పోయింది. కనీసం రెండు వాగులను దాటి వెళ్లాల్సిన పరిస్థితుల్లో ఒక ప్రక్కన నీరు ప్రవహిస్తున్న ఆమె ఈ ప్రాంతాన్ని సందర్శించి మరీ వివరాలు అడిగి తెలుసుకోవడం అక్కడి వారిని ఆశ్చర్యపర్చారు. మారుమూల ప్రాంతంలో అడవులను కాపాడటం మామూలు విషయం కాదని పిసిసిఎఫ్ స్వర్ణ అన్నారు. సరైనా రహదారులు లేని దట్టమైన అడవి ప్రాంతంలో మరో పక్కన ఫోన్ సిగ్నల్స్ లేని మారుమూల ఏజెన్సీ గ్రామాలలో ప్రవేశించి వలస గుత్తి కోయలు ఆక్రమించుకున్న సుమారు 220 హెక్టర్ల భూములను స్వాధీనం చేసుకుని,ఈ ఆర్థిక సంవత్సరంలో 120 యాక్టర్ల ప్లాంటింగ్ ను ఏర్పాటు చేయడం చెప్పుకోదగ్గ విషయమన్నారు. ఈ నేపథ్యంలో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్లో గొత్తి కోయ సెక్షన్ ఆఫీసర్ పై కత్తితో దాడి చేసిన సన్నివేశాన్ని చూసి నివ్వెరపోయారు. వేములూరు నివాస గృహాల ప్రారంభోత్సవానికి హాజరైన పీసీసీఎఫ్ స్వర్ణ ఆ ప్రాంతంలో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ని ఎఫ్ డీఓ ముహమ్మద్ సయ్యద్ ముక్సుద్ వివరించారు. ఆ ఫోటో స్టాల్లో సెక్షన్ ఆఫీసర్ నాగరాజుపై మహిళ కత్తితో దాడి చేయటాన్ని చూసి ఈ విషయాన్ని ఎలా జరిగిందని అడిగి తెలుసుకున్నారు. అటవీ భూములు అన్యాక్రాంతమైతే సహించకండని అటవీ అధికారులను పీసీసీఎఫ్ ఆదేశించారు. రేంజ్ పరిధిలో అన్యాక్రాంతమైన అటవీ భూములను స్వాధీనం చేసుకో వాంటింగ్ నిర్వహించిన, ఎఫ్ఆర్ఓ, ఎఫ్ఎస్ ఓ నాగరాజు, సిబ్బందిని ప్రశంసించారు. కానీ ఇకమీదట అంగుళం భూమి కూడా ఆక్రమణ గురి కావద్దని, ఎవరైనా లాంటి చర్యలకు పాల్పడితే శాఖ పరంగా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో బయ్యారం రేంజ్ ఆఫీసర్, సబ్ డివిజన్ పరిధిలో డిఆర్ఓలు, ఎఫ్ఎస్ఓఎఫ్బిఓ లు పాల్గొన్నారు.

# ఘనంగా ఎస్.కె మహబూబ్ అలీ కుమారుడి జన్మదినం

### ట్రాఫిక్ ఎస్ఐ గద్దం ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఉచిత హెల్మెట్ల పంపిణీ



**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్) –** కొత్తగూడెం రైతు బజార్ ఏరియాలో చికెన్ సెంటర్ నిర్వాహకుడు తన కుమారుడు సల్మాన్ జన్మదిన సందర్భంగా ఉచితంగా హెల్మెట్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొత్తగూడెం డీఎస్పి అబ్దుల్ రహమాన్ ముఖ్యఅతిథిగా పాల్గొని హెల్మెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిఎస్పి అబ్దుల్ రెహ్మాన్ మాట్లాడుతూ మానవ శరీరం ప్రతి అవయవం ఎంతో ముఖ్యమైనప్పటికీ మాస్టర్ ఆఫ్ బాడీ అయిన తల ఎంతో ఎంతో విలువైనదన్నారు. యాక్సిడెంట్లో చెయ్యి కాలు కోల్పోయిన మనిషి తన జీవనాన్ని గడపచ్చని తలై లేకపోతే మనిషి జీవనం మన కూడా కష్టం కాబట్టి మాస్టర్ ఆఫ్ బాడీ అయినా తలను కాపాడుకోవాలని అందుకు వాహనదారులు ట్రాఫిక్ నియమాలను పాటించి వాహనాలు నడపాలని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా శిరస్త్రాణం ధరించడం ఎంతో అవసరమని, శిరస్త్రాణం ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ సిఐ కరుణాకర్ ట్రాఫిక్ ఎస్ఐ గద్దం ప్రవీణ్, నిర్వాహకులు డైరెక్టర్ ప్రభు రాజ్ (డాన్స్ మాస్టర్) ఉమర్, రామ్ కుమార్, సాదిక్, జయ బేకరీ శంకర్, పుష్కల్, కమల్, తదితరులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా జర్నలిస్ట్ డే ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



గుండాల, సూర్య (మేజర్ న్యూస్) – ఆర్యవైశ్య సంఘం గుండాల మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలో జర్నలిస్ట్ డే,ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులను ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గుండాల సీఐ ఎల్ రవీందర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో నాలుగవ స్తంభంగా మీడియా పాత్ర కీలకమైనదని అన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పాత్రికేయులు పనిచేయాలని కోరారు. వాసవి క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టు డే, ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం సంతోషకరం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మానాల వెంకటేశ్వర్లు, వాసవి క్లబ్ అధ్యక్షులు మానాల శ్రవణ్, గుండాల ఎంఈఓ కే. పార్వతమ్మ టి టి డబ్ల్యు ఆర్ ప్రిన్సిపల్ సత్యనారాయణ, జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్ కృష్ణయ్య, ఎంపీపీ హెచ్ఎం రమేష్, మానాల ప్రభాకర్, మానాల ఉపేందర్, తవిడిశెట్టి నాగరాజు, తవిడిశెట్టి రాంబాబు, అయిత శ్రీశైలం, అయిత నాగమల్లయ్య, అయిత పూజిత్, గోలి కిరణ్,తాటికొండ వీరన్న, భరత్ మండలంలో పనిచేస్తున్న పత్రిక విలేకరులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఐఎఫ్టియు రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి




గుండాల, సూర్య (మేజర్ న్యూస్)– కాంట్రాక్ట్,ఔట్సోర్సింగ్, స్కీమ్ వర్కర్లందర్నీ పర్మినెంట్ చేసి,కనీస వేతనం నెలకు రూ 26 వేలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్–7న హైదరాబాదులో జరిగే ఐఎఫ్టియు రాష్ట్ర సదస్సును కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఐఎఫ్టియు గుండాల ఏరియా కమిటీ కార్యదర్శి యాసారపు వెంకన్న పిలుపునిచ్చారు.శనివారం గుండాల మండల కేంద్రంలో పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.ప్రజాల ఆరోగ్యం కోసం తమ ఆరోగ్యాన్ని పణంగా పెట్టి పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులను ప్రభుత్వాలు విస్మరిస్తున్నాయని విమర్శించారు.రెక్కలు తప్ప ఆస్తులు లేని ఈ కార్మికులకు కనీస వేతనాలు కూడ అమలు చేయడం లేదని విమర్శించారు.మురికిలో మునిగి వీధులను శుభ్రం చేస్తున్న సఫాయి కార్మికులకు హెల్త్ కార్డులు కూడా ఇవ్వకపోవడం చాలా విచారకరమని అన్నారు.పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.కార్మిక సమస్యల పరిష్కారానికై ఈనెల 7న హైదరాబాదులో నిర్వహించే ఐఎఫ్టియు రాష్ట్ర సదస్సుకు కార్మికులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు గడ్డం నాగేష్,తెలంగాణ ఆదర్శ గ్రామపంచాయతీ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు చింత నరసయ్య కార్మికులు పాల్గొన్నారు.

## పువ్వాళ దుర్గాప్రసాద్‌కు శుభాకాంక్షలు తెలిపిన మంగీలాల్



జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) – ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ దుర్గాప్రసాద్ వివాహ వార్షికోత్సవం సందర్భంగా జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. మండల అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్ దుర్గాప్రసాద్ కు శాలువా కప్పి,పుష్పగుచ్ఛం అందించి మిఠాయి తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.దుర్గాప్రసాద్ దంపతులు ఆయురారోగ్యాలతో ఇలాంటి పెళ్లి రోజులను మరెన్నో జరుపుకోవాలని మంగీలాల్ నాయక్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు వాంకుడోత్ కిషన్ నాయక్,బానోత్ మంగు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో జర్నలిస్టుల పాత్ర అమూల్యమైనది





గుండాల, సూర్య (మేజర్ న్యూస్)– ప్రజా సమస్యల పరిష్కారంలో జర్నలిస్టుల పాత్ర అమూల్యమైనదని పిఎస్ఆర్ –పివిఆర్ యువసేన కాంగ్రెస్ పార్టీ గుండాల మండల కోఆర్డినేటర్ ఎస్కే ఖదీర్ అన్నారు. శనివారం జర్నలిస్ట్ డే ను పురస్కరించుకొని మండల కేంద్రంలో పాత్రికేయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వాలకు వారధిగా పని చేస్తూ ఎన్ని ఇబ్బందులు ఎదురైయినా ప్రజల తరపున నిలబడుతూ ఎన్నో ఏళ్లుగా జర్నలిస్ట్ గా సేవలు అందిస్తున్న ప్రతీ ఒక్క పాత్రికేయుడికి ధన్యవాదములు తెలిపారు. గన్ను కన్నా బలమైన ఆయుధం పెన్ను అని దానిని సరైన మార్గం లో ఉపయోగించి మండల అభివృద్ధి కి కృషి చేస్తున్న జర్నలిస్ట్ ల పని తీరుని కొనియాడారు. ఈ మధ్య కొంత మంది అక్షరాలు రాయడం రాకున్నా వారి వ్యక్తిగత స్వలాభం కోసం జర్నలిజాన్ని వక్రీకరించే విధంగా వ్యవహరిస్తున్నారు అని అలాంటి చర్యల వలన నిజమయిన జర్నలిస్ట్ ల విలువలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకి వెన్నుదన్నుగా నిలబడి ఈ ప్రాంత సమస్యలను వెలికి తీస్తు అభివృద్ధి లో మీ వంతు పాత్ర బలంగా ఉండాలని అలాగే ప్రభుత్వం నుండి నిజాయితీ ని భట్టి, సీనియర్ ని భట్టి జర్నలిస్ట్ లకు కూడా ఏమైనా పథకాలు కేటాయించే ఆలోచనలు చేయాలని జర్నలిస్ట్ ల తరుపున ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నట్లుగా తెలిపారు ఈ కార్యక్రమం లో ఏఎంసి డైరెక్టర్ ఊకే బుచ్చయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు దార అశోక్, సీనియర్ నాయకులు పాంబోయిన ముత్తయ్య,మోకాళ్ళ బుచ్చయ్య, ముత్తాపురం మాజీ ఉప సర్పంచ్ మోకాళ్ళ శంకర్, రోళ్లగడ్డ మాజీ ఉప సర్పంచ్ అజ్మీరా మోహన్, నాయకులు ఎస్కె వాజీద్, నూనావత్ రవి,గుర్రం పుష్పరాజ్ ఈసం భద్రయ్య, పూనెం లక్ష్మి,జర్పుల సక్రు, , గడ్డం రాజేష్, బొంగు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలంలో గణేష్ నిమజ్జనకు సర్వం సిద్ధం

### జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్...

### గోదావరి కరకట్ట వద్ద గణేష్ నిమజ్జోత్సవం జరిగే ప్రదేశాలను పరిశీలించిన ఎస్పీ





భద్రాచలం ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్) – గణేశ్ నవరాత్రులు ముగించుకొని రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి భద్రాచలం వద్ద గోదావరి నదికి నిమజ్జనం కోసం వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు . శనివారం నిమజ్జనం జరిగే ప్రదేశాలను జిల్లా ఎస్పీ సందర్శించారు.అక్కడ ఉన్న అధికారులకు పలు సూచనలు చేశారు.నిమజ్జన సమయంలో ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసు వారి సూచనలను పాటించాలని విజ్ఞప్తి చేశారు.పోలీసు వారి యొక్క సూచనలకు అనుగుణముగా నిర్వాహకులు,ఉత్సవ కమిటీ సభ్యులు నడుచుకొని ప్రశాంతముగా నిమజ్జన కార్యక్రమం పూర్తయ్యేలా సహాయ సహకారాలు అందించాలని కోరారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రత ఏర్పాట్లను చేయడం జరుగుతుందని అన్నారు.జిల్లాలోని అన్ని ప్రాంతాలలో సీసీ కెమెరాల పర్యవేక్షణలో గణేష్ నిమజ్జన ఊరేగింపు కార్యక్రమాలు మరియు నిమజ్జన కార్యక్రమాలను పూర్తి చేయనున్నామని తెలిపారు. నిమజ్జనం సందర్భంగా ఊరేగింపు సమయంలో డీజేలు,బాణాసంచా కాల్చడం వంటివి నిషేధమని సూచించారు. ముఖ్యంగా ఉత్సవ కమిటీ సభ్యులు బాధ్యతగా నియమ నిబంధనలను పాటిస్తూ పోలీసు వారి సూచనలను పాటించాలని కోరారు. చట్టానికి విరుద్ధంగా ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.భక్తిశ్రద్ధలతో నవరాత్రులను ముగించుకొని ఆఖరున జరిగే నిమజ్జన కార్యక్రమాన్ని, శాంతియుత వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి కూడా ఎక్కువ మొత్తంలో భద్రాచలానికి నిమజ్జనానికి వస్తున్న భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా రద్దీగా ఉండే ప్రదేశాలలో ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ఎటువంటి ఇబ్బందులు లేకుండా పటిష్టంగా అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు.

## సింగరేణి సేవ సమితి ఆధ్వర్యంలో ప్రత్యేక యోగ శిక్షణ



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)– సింగరేణి సంస్థ కొత్తగూడెం ఏరియాలోని ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యుల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం లక్ష్యంగా, సింగరేణి సేవ సమితి తరపున ప్రత్యేక యోగ శిక్షణ కార్యక్రమం ప్రారంభించనున్నట్లు కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. యోగ శిక్షణ నిర్వహణ , ముఖ్య ఉద్దేశం ఉద్యోగుల ఆరోగ్యపరమైన శ్రేయస్సు, శారీరక–మానసిక ప్రశాంతతకు, ధృఢతమను పెంపొందించడాన్ని తోడ్పడుతుందని, సంస్థ ఉద్యోగుల శ్రేయస్సును పెంపొందిస్తూ, ఆరోగ్యవంతమైన వాతావరణాన్ని కల్పించడమే సంస్థ ప్రధాన లక్ష్యమన్నారు, ఉద్యోగులందరూ యోగ ప్రాముఖ్యత తెలుసుకొని వారి రోజువారి కార్యక్రమాలలో కొంత సమయమును యోగాకు కేటాయించి వారి ఆరోగ్యాలను కాపాడుకోవాలని ఉద్యోగులకు తెలియజేశారు. యోగా అనేది కేవలం శారీరక వ్యాయామం మాత్రమే కాక, మానసిక స్థిరత్వాన్ని కలిగించే సాధనం. ఇది ఉద్యోగుల్లో ఒత్తిడిని తగ్గించి, ఏకాగ్రతను పెంపొందించి, పనితీరును మెరుగుపరుస్తుందన్నారు."ఆరోగ్యకరమైన జీవనశైలి ప్రతి ఒక్కరి జీవితంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యుల శారీరక, మానసిక శ్రేయస్సు కోసం యోగ శిక్షణ తరగతులు నిర్వహించబడుతున్నాయి, ఈ కార్యక్రమం ఈనెల 8వ తేదీ నుండి ప్రతి రోజు ఉదయం 6:30 గంటలకు రుద్రంపూర్ లోని ప్రగతి వనంలో యోగ శిక్షణ కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన యోగా లాన్ వద్ద ప్రారంభమవుతుంది, అనుభవజ్ఞులైన యోగ శిక్షకురాలు, ఈ శిక్షణను అందిస్తారు. కావున, అందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఆరోగ్యంగా, ఆనందంగా జీవించాలని ఆయన కోరారు.

## గణేష్ నిమజ్జనం సందర్భంగా జరిగిన శోభాయాత్ర

### చిందులేసి ఆడిన కొత్వాల

పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)– గణపతి మహోత్సవాలు ముగింపుగా గణేష్ నిమజ్జనం సందర్భంగా జరిగిన శోభాయాత్రలో రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎం ఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు చిందులేసి ఆడారు. శనివారం పాత పాల్వంచలోని గడియకట్టలో యూత్ ఆధ్వర్యంలోలో నిర్వహించిన వినాయక ఊరేగింపులో కొత్వాల యువకులతో కలిసి, డాన్స్ చేశారు. కొత్వాల తోపాటు వందలాది మంది మహిళలు, యువత, భక్తులు పాటలకు స్టెప్పులు వేసి, అందరిని ఆహ్లాదపరిచారు. ఈ కార్యక్రమంలో ఉత్సవాల కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్టీ జాబితా నుంచి లంబాడీలను తొలగించాలి

**ఆదివాసీ ఉద్యమ రాజకీయ నాయకుల మీద అనుచిత వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకోము**

**ఆదివాసీ జేఏసీ కరకగూడెం**



**కరకగూడెం,సూర్య (మేజర్ న్యూస్)-** ఎస్టీ జాబితా నుంచి లంబాడీలను తొలగించాలని కరకగూడెం ఆదివాసీ జేఏసీ నాయకులూ డిమాండ్ చేసారు.మండల కేంద్రంలో ఆదివాసీ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన అత్యవసర సమావేశంలో ఆదివాసి సంఘాల ఐక్య వేదిక మండల అధ్యక్షులు పోలేబోయిన వెంకటనారాయణ పాల్గొని మాట్లాడారు.తమ ఆదివాసీ ఉద్యమ రాజకీయ నాయకుల మీద అనుచిత వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. రాజ్యాంగం బద్ధమైన పదవులలో ఉన్న ఆదివాసీ నాయకుల జోలికి వస్తే ఆదివాసీ సమాజం చూస్తూ ఊరుకోదన్నార. గతంలో1950 ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో సుగాలిలు ప్రకాశం గుంటూరు జిల్లాలో మాత్రమే ఉండేవారని, లంబాడీలు లేరని, 1956 ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సుగాలీలు మాత్రమే ఉన్నట్లు, తెలంగాణ ప్రాంతంలో లంబాడీలు డీనోట్ పై ట్రైబల్స్‌గా మాత్రమే ఉన్నారని పేర్కొన్నారు. సుప్రీం కోర్టులో లంబాడిలను ఎస్టీ జాబిత నుంచి తొలగించాలని పిటిషన్ దాఖలు చేసిన భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, అదిలాబాద్ మాజీ ఎంపీ సోయం బాబురావుకి ఆదివాసీ జేఏసీ కరకగూడెం పూర్తి మద్దతు తెలుపుతున్నామన్నారు. ఈ నెల 8వ తేదీన భట్టుపల్లి కొమరం భీమ్ విగ్రహం నుంచి మండల కేంద్రంవరకు భారీ ర్యాలీ నిర్వహించటం జరుగుతుందని తెలిపారు. కావున ర్యాలీకి వివిధ ఆదివాసి సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, యువతి,యువకులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ ర్యాలీని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆదివాసీ సంఘాల ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి కలం సాంబమూర్తి, ఆదివాసీ వర్కింగ్ ప్రెసిడెంట్ చందా రామకృష్ణ, తుడుందెబ్బ మండల ప్రధాన కార్యదర్శి కలం సంపత్, బట్ట భిక్షపతి, ఇర్ప నాగ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికుడికి యాక్సిడెంట్

**పరామర్శించిన భద్రాద్రి జిల్లా సిపిఐ పార్టీ కార్యదర్శి**

**సిపిఐ పార్టీ ప్రతి కార్యకర్తకు తోడుగా ఉంటుంది: ఎస్ కే సాబీర్ పాషా**



**చంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్) -** మండలపరిధిలోని బాబు క్యాంప్ గ్రామపంచాయతీ పరిధిలోని డీసీబీ బ్యాంక్ ఎదురుగా విద్యానగర్ కాలనీ సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు యాంగ్ర అప్పారావు కుమారుడు చమన్ బస్తీ నివాసి యాంగ్ర నణీత్ సింగరేణి ఉద్యోగి రోడ్ ప్రక్కన టూ వీలర్ పై ఆగి ఉన్న సమయంలో మద్యం మత్తులో డ్రైవర్ టి జి 28టీ 1924 నెంబర్ గల ట్రాలీని వేగముగా నడుపుచు, వెనకాల నుండి వచ్చి టూ వీలర్ ని గుద్ది పారిపోతుంటే అక్కడ వున్నా స్నేహితులు ట్రాలీ డ్రైవర్ ని వెంబడించి పట్టుకొని చుంచుపల్లి పోలీస్ స్టేషన్ లో అప్పచెప్పడం జరిగినది.ఆక్సిడెంట్ అయి గాయలతో ఉన్న నణిత్ ను స్నేహితులు సింగరేణి మెయిన్ హాస్పిటల్ లో చేర్పించారు. విషయం తెలుసుకున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐ కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యవర్గ సభ్యులు దుర్గారాసి వెంకన్న , మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి ,ఎస్ సి డబ్ల్యు యూనియన్ జనరల్ సెక్రటరీ ఏఐటీయూసీ వంగ వెంకట్ ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎంఏ రజాక్ , కాంట్రాక్టర్ కోటి హాస్పిటల్ కి వెళ్లి నణీత్ ని పరామర్శించడం జరిగింది. మెరుగైన చికిత్స అందించాలని సింగరేణి డాక్టర్స్ ని కోరడం జరిగినది. ఎల్లప్పుడు సిపిఐ పార్టీ వారి కుటుంబానికి అండగా ఉంటుంది అని నణీత్ తల్లికి, అక్కకి సాబీర్ పాషా భరోసా ఇవ్వడం జరిగింది. పరామర్శించిన వారిలో భద్రాద్రి జిల్లా కౌన్సిల్ సభ్యులు పోలమూరి శ్రీనివాస్ ,జిల్లా సమితి సభ్యులు యాంగ్ర మహేష్, కొత్తగూడెం నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఎండీ బాబ్జి , బాబుక్యాంప్ శాఖ కార్యదర్శి అల్లాకొండ కోటి , ఏఐ వై ఎఫ్ నాయకులు కోడూరి నగేష్ , ఎస్ సి డబ్ల్యు ఏఐటీయూసీ నాయకులు, నణీత్ నీ స్నేహితులు పరామర్శించడం జరిగినది.

# ఈ నెల 8న జరగబోయే కలెక్టర్ ఆఫీస్ ధర్నాను జయప్రదం చేయండి

**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం**




**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) -** పాల్వంచ సిఆర్ భవన్ సిపిఐ కార్యాలయంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం పాల్వంచ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వీసంశెట్టి పూర్ణచంద్రరావు పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు ఆధ్వర్యంలో రాష్ట్ర సమితి పిలుపు మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమితి ఆధ్వర్యంలో ఈనెల 8వ తారీఖున కలెక్టర్ ఆఫీస్ వద్ద ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయం వద్ద సిపిఐ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జరిగే ధర్నాలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కల్లూరి వెంకటేశ్వరరావు. తదితర రాష్ట్ర జిల్లా నాయకులు పాల్గొంటారని తెలిపారు. ఈనాడు పేదలు వ్యవసాయ కార్మికులు ఆదివాసీ ప్రజలు తెలంగాణ ప్రభుత్వంలో గత ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు నెరవేర్చక పోవడం వలన తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. పేదలకు ఇచ్చినటువంటి హామీలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, గృహలక్ష్మి వృద్ధాప్య వితంతు మరియు వికలాంగుల పెన్షన్లు అమలు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం తరపున డిమాండ్ చేసారు. గ్రామీణ ప్రాంతాలలో అనునిత్యం ఉపాధి హామీ పనులకు వెళ్లే కూలీలు తమ దినసరి వేతనాలు 100 రోజులు ఉండటం వలన అటు తర్వాత మిగిలిన రోజులలో చేతినిండా పని లేక ఆకలితో అలమటిస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పనులను 100 రోజుల నుండి 200 రోజులకు పెంచాలని, ఉపాధి హామీ బడ్జెట్ను తగ్గించకుండా మరింతగా పెంచాలని, అలాగే రోజువారి వేతనం ఒక సామాన్య ప్రజలకు పెరిగిన నిత్యవసర సరుకుల ధరలు కనుగుణంగా రూ 700 లు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. అలాగే ఆదివాసీలకు జీవనాధారమైన అడవి చెట్టు పుట్ట పోడుభూమి పై ఆధారపడి వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నారని, సాగు చేసుకున్నటువంటి భూములకు పూర్తిస్థాయిలో పట్టాలు ఇవ్వకపోగా సాగు చేసుకుంటున్న టువంటి పోడు భూములలో ఫారెస్ట్ అధికారులు ప్రవేశించి దౌర్జన్యం చేస్తూ ఏపుగా ఎదిగిన పంటలను ధ్వంసం చేస్తూ వారి పొట్ట మీద కొడుతూ జీవనాధారం లేకుండా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. అటువంటి చర్యలు వెంటనే మానుకోవాలని ధ్వంసం చేసిన ఫారెస్ట్ అధికారులపై తగు చర్యలు తీసుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం తరపున డిమాండ్ చేసారు. ఇటువంటి చర్యలను వెంటనే ఆపాలని కలెక్టర్ ఆఫీస్ వద్ద జరిగే ధర్నాకు ఆదివాసి గిరిజనులు, వలస ఆదివాసీలు పేదలు వ్యవసాయ కార్మికులు పెద్ద ఎత్తున హాజరై తమ డిమాండ్ల సాధన కోసం జరిగే ధర్నాను విజయవంతం చేయాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో నాయకులు గుండాల నాగరాజు, ఇట్టి వెంకట్రావు, నిమ్మల రాంబాబు, వేములపల్లి శ్రీను, ఆవుల సతీష్, అల్లి వెంకటేశ్వర్లు, బోడ బీమా నాయక్, అంగోత్ బాలాజీ, అద్దం భీమయ్య, మడకం కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# గణపయ్య ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

**ఐవైసి భద్రాద్రి జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్**





**సుజాతనగర్,సూర్య (మేజర్ న్యూస్)-** విఘ్నాలను తొలగించే ఆది దేవుడు గణపయ్య ఆశీస్సులు అందరిపై ఉండాలని భద్రాద్రి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్ అన్నారు. నవరాత్రులు పూజలు అందుకుని నిమజ్జనానికి తరలి వెళ్ళడానికి సిద్ధమవుతున్న వినాయకుడిని దర్శించుకున్నారు. సుజాతనగర్ మండలం నిమ్మలగూడెం, గరీబ్ పేట, కొత్తగూడెం కార్పొరేషన్ పరిధి రామవరం ప్రాంతాల్లోని మండపాల్లో నిర్వాహకులు ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో వినాయక నిమజ్జన వేడుకలను జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖశాంతులను అందించాలని విఘ్నేశుడిని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శులు గులాం మతిన్, కసనబోయిన రామ్మూర్తి, సుజాతనగర్ మండల అధ్యక్షులు వాంకుడోత్ శ్రీకాంత్ మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

**జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్**



**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)-** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టులో ఈనెల 13 వ తేదీన జరిగే జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.రాజేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. కాబట్టి మీ మీద కానీ, మీకు తెలిసిన వాళ్ల మీద కానీ, మీ బంధువుల మీద కాని ఏమైనా కేసులు ఉన్నట్లైతే వాటిని (కాంప్రమైజ్ ) రాజీ చేసుకోవచ్చని అన్నారు.యాక్సిడెంట్,సివిల్, చీటింగ్,చిట్ ఫండ్, భూతగాదాలు కు,వివాహ బంధానికి సంబంధించిన, చిన్నచిన్న దొంగతనం, ట్రాఫిక్ చాలాన్, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, కుటుంబ తగాదాలు, బ్యాంకు లావాదేవీల, టెలిఫోన్ బకాయిల, కొట్టుకున్న,సైబర్ క్రైమ్,చెక్ బౌన్స్ ,మధ్యవర్తిత్వం ద్వారా కేసులు పరిష్కారం ఈ లోకదాలత్ లో రాజీ చేసుకుని, కేసును పూర్తిగా క్లోజ్ చేసుకునే అవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చేవరకు విశ్రమించను

**ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

**పాల్వంచ ప్రెస్ క్లబ్ లో ఘనంగా జర్నలిస్ట్ డే**



**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్) -** జర్నలిస్టులందరూ నాకు ఎంతో అండదండగా నిలిచి సహాయం చేశారని మీ అందరికీ ఇండ్ల స్థలాలు ఇచ్చే వరకు విశ్రమించనని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. జర్నలిస్ట్ డే సందర్భంగా పాల్వంచలోని ప్రెస్ క్లబ్ లో కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా జర్నలిస్ట్ వేడుకలు జరిగాయి .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే కేక్ కట్ చేసి జర్నలిస్టులందరినీ శాలువాలతో సత్కరించారు. జర్నలిస్టులకు అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం ప్రెస్ క్లబ్ కమిటీ తరఫున జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల కేటాయించాలని జర్నలిస్టులు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మాట్లాడుతూ సమాజంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. ప్రజలకు ప్రజాప్రతినిధులకు ప్రభుత్వానికి వారదులుగా అనేక ప్రజా సమస్యలను గుర్తించి వార్తలు రాసి ప్రభుత్వం దృష్టికి తెచ్చి వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నారని అన్నారు. పాల్వంచ లో జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చే బాధ్యత నాదని అన్నారు.త్వరలోనే జర్నలిస్టులందరికీ స్థలాలు ఇచ్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో పాల్వంచ ప్రెస్ క్లబ్ సభ్యులు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె సాబీర్ భాష, రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

# అన్నం పరబ్రహ్మ స్వరూపం.. బండారి



కొత్తగూడెం అర్బన్,సూర్య(మేజర్ న్యూస్)- మున్సిపాలిటీ పరిధిలోని గాజులరాజం బస్తీ లోని ని కూల్ లైన్ హై స్కూల్ వెనుక చిన్నారులు ఏర్పాటు చేసిన గణపతి నవరాత్రులలో భాగంగా శనివారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తాజా మాజీ కౌన్సిలర్ రుక్మాంగాధర్ బండారి హాజరై అన్నప్రసాద కార్యక్రమాని ప్రారంభించారు. అనంతరం బండారి మాట్లాడుతూ ఆధ్యాత్మిక మార్గంలో ఉన్న వారికి అన్నదానం ఒక పవిత్రమైనఅర్పణ గా భావించి కొన్ని వేల సంవత్సరాలుగా ఉన్న గొప్ప సంస్కృతి అని తెలిపారు. అన్నం పరబ్రహ్మ స్వరూపం అంటే అన్నం దైవంతో సమానమని, అన్ని దానాల కంటే అన్నదానం మిన్న అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంది రాజు, రజినీకాంత్ బండారి, తిరుపతి, శశి, కుమార్, రాజశేఖర్, మోహన్,మహిళలు రూప బండారి, ప్రవంతి, సృజన, వరలక్ష్మి, సంధ్య, తదితరులు, బస్తీ పెద్దలు పాల్గొన్నారు.

# వినాయక స్వామి పూజా వేడుకల్లో పాల్గొన్న ఎస్సై బాదవత్ రవి

### ఎస్సై చేత అన్నప్రసాద వితరణ కార్యక్రమం ప్రారంభం





జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్) - మండలంలోని అనంతారం గ్రామంలో శనివారం శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో వినాయక స్వామి పూజ వేడుకల్లో జూలూరుపాడు ఎస్సై బాధావత్ రవి పాల్గొన్నారు. గ్రామంలోని భక్తులతో కలసి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం నవరాత్రుల ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భక్తుల కొరకు ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఎస్సై రవి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్, అధికారులు మురళి, తిరుపతి, అనంతారం కాంగ్రెస్ పార్టీ నాయకులు కొర్సా రమేష్, ఉసికల వెంకటేశ్వర్లు, మలకం వీరభద్రం, గ్రామ భక్తులు పాల్గొన్నారు.

# మతసామరస్యానికి ప్రతీక

### 12వ వార్డులో గణేష్ లడ్డును దక్కించుకున్న ముస్లిం యువకుడు





ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)- ఇల్లందు పట్టణవ్యాప్తంగా గణేష్ నవరాత్రులు అట్టహాసంగా జరిగాయి. ప్రతిచోట కూడా వినాయక నిమజ్జనం ఎంతో భక్తిభావనలతో చేస్తున్నారు. శనివారం వినాయక నిమజ్జనం పురస్కరించుకొని లడ్డు వేలంపాటను నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. అందులోభాగంగా ఇల్లందు పట్టణంలోని ఆర్అండ్ఆర్ కాలనీ 12వ వార్డు 6వ లైన్లో పరశురాం యూత్ కమిటీవారు ఏర్పాటు చేసిన గణనాధుడి శోభాయాత్ర కార్యక్రమానికి ఉద్యమనేత, బీఆర్ఎస్ పట్టణ మాజీ అధ్యక్షులు సిలివేరి సత్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం కమిటీసభ్యులు నిర్వహించిన లడ్డువేలం పాటలో ఆసక్తికర ఘటన వెలుగు చూసింది. వేలంపాటలో స్థానికులతో పాటు ముస్లిం కుటుంబం కూడా ఈ వేలంపాటలో పాల్గొనడంతో సర్వత్ర హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. ఈ క్రమంలో అదేకాలనీకి చెందిన ఇమామ్ 49,116 రూపాయలకు వేలంపాట పాడి లడ్డును దక్కించుకున్నాడు. ముస్లిం యువకుడు గణేష్ లడ్డూని దక్కించుకోవడంతో మతసామరస్యానికి ప్రతీక అంటే ఇదేనంటూ పొంగిపోతు ప్రశంసలు కురిపిస్తున్నారు. కులమతాలకు అతీతంగా ఐక్యతను చాటిన ఇమామ్ ను కాలనీవాసులు, పట్టణ ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో రాకేష్ పాసి, శేఖర్, బన్నీ, సందీప్, అజయ్, కపిల్, బాలకిషన్, కళ్యాణ్, ఊర్మిళా భాయ్, రాజ్ కుమార్, వార్డుప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి మెడికల్, హెల్త్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్





కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)- సింగరేణి మెడికల్, హెల్త్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియా జి.ఎం. ఎం షాలెం రాజు ఆదేశాల మేరకు కొత్తగూడెం ఏరియా పరిధిలోని వెంకటేష్ ఖని కోల్ మైన్ పర్యావరణ అనుమతులలో బాగంగా తిప్పనపల్లి గ్రామ పరిసర ప్రాంత ప్రజలకు శనివారం చిత మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ ఉచిత మెడికల్ క్యాంప్ లో సింగరేణి మెయిన్ హాస్పిటల్ హెల్త్ డాక్టర్ డి. లలిత, స్టాఫ్ నర్స్ రెహానా,రి బృందం వారిచే మెడికల్ కాంప్ కు హాజరయిన 160 మందికి చెక్కెర వ్యాధి, బిపి, గుండెకు సంబంధించిన, ఊబకాయమునకు కాలానుగుణ వ్యాధులకు సంభంధించిన ఆరోగ్య సమస్యలను తెలుసుకొని నిర్ధారణ పరీక్షలు చేసి వ్యాధులనుండి ఎలా కాపాడుకోవాలో, పాటించవలసిన పద్దతులు, సూచనలు, సలహాలు తెలియజేసి వారికి మందులను అందించారు. ఈ కార్యక్రమానికి వెంకటేష్ ఖని కోల్ మైన్ సంక్షేమ అధికారి ఎండి.ఖలీల్ అహ్మద్, ఫిట్ సెక్రటరీ ఏఐటియూసి యూనియన్ ఎం.ఆర్.కే.ప్రసాద్, ఫిట్ సెక్రటరీ ఐఎన్టియూసి యూనియన్ గోపు కుమార్, తిప్పనపల్లి గ్రామ సెక్రెటరీ శివ, గ్రామస్తులు, మెడికల్ సిబ్బంధి పాల్గొన్నారు.

# ఈనెల 12 ఛలో ప్రజా భవన్‌ను జయప్రదం చేయాలి

### సింగరేణి కాంట్రాక్టు కార్మికుల కు జేఏసీ నాయకుల పిలుపు

### సింగరేణి కాంట్రాక్టు కార్మికుల వద్ద విస్తృత ప్రచారం



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)- సింగరేణి వ్యాప్తంగా పనిచేస్తున్న 36 వేల మంది కాంట్రాక్టు కార్మికుల జీవితాలతో చెలగాట మాడుతున్న రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం వెంటనే కాంట్రాక్టు కార్మికులకు జీతాలు పెంచాలని వారి సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 12 న చలో ప్రజా భవన్ కు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కాంట్రాక్టు కార్మిక సంఘాల నేతలు పిలుపునిచ్చారూ. జేఏసీ నాయకులు కె బ్రహ్మచారి, గుడెల్లి యాకయ్య , భూక్య రమేష్ మాట్లాడారు. శనివారం ఉదయం నుండి సాయంత్ర వరకు సింగరేణి ఏరియా , కార్పోరేట్ పని ప్రాంతాలలో కార్మికుల వద్ద విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. గత అనేక సంవత్సరాల నుండి కల్లబొల్లి మాటలు చెబుతూ కాంటాక్ట్ కార్మికులకు అన్యాయం చేస్తున్న పద్ధతిని వ్యతిరేకిస్తూ కాంట్రాక్టు కార్మికులకు వెంటనే కనీస వేతనం రూ 26,వేలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. సింగరేణి లాభాల్లో ఉండని ప్రకటించిన సింగరేణి యాజమాన్యం వెంటనే సింగరేణి అభివృద్ధిలో భాగస్వాములు అవుతున్న కాంట్రాక్టు కార్మికులకి ఈ లాభాల బోనస్ లో ప్రతి కార్మికుడికి రూ 20,వేలు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 22 ని అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సింగరేణి యాజమాన్యాన్ని కోరారు. కనీస వేతనాల అమలు సుప్రీంకోర్టు ఉత్తర్వులు ఉన్నప్పటికీ బుట్ట దాఖలు చేసే విధంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఏమీ పట్టనట్టుగా వివరిస్తున్నారని విమర్శించారు. సింగరేణి కాంట్రాక్టు కార్మికులు చేస్తున్న శ్రమ వల్లనే సింగరేణి సంస్థ రక్షించబడుతుందని అభివృద్ధి బాటలో నడుస్తుందని పర్మినెంట్ కార్మికులతో సమానంగా పనిచేస్తున్న సింగరేణి కాంట్రాక్టు కార్మికుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చూస్తూ ఉండమని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ నాయకులు భూక్యా రమేష్, అనిల్, విజయ్, రవి, భాస్కర్ , విజయ్ గూగులోత్ సక్రాం, బంగి, రాణి, పద్మ, విజయ్ , గిరిబాబు తదితరులు పాల్గొన్నారు

# దట్టమైన అటవీ ప్రాంతంలో రాష్ట్ర అటవీ శాఖ ఉన్నతాధికారి పర్యటన

### అటవీ సిబ్బంది గృహాలను ప్రారంభించిన పీసీసీఎఫ్ స్వర్ణ

### వాగులు వంకలు ప్రవహిస్తున్నా... ఆగని పర్యటన

### హాజరైన సీసీఎఫ్, భీమ్లా నాయక్, డీఎఫ్ఓ కిష్టా గౌడ్



మణుగూరు /అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)- విధుల బాధ్యత, నిబద్ధత ఉంటే ఎన్ని అడ్డంకులు ఎదురైనా అనుకున్న లక్ష్యాన్ని చేరుకునే వరకు ఆగరు కొంతమంది మహానుభావులు. అదే కోవకు చెందిన వారు మన అటవీ శాఖలో దొరకటం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అదృష్టంగా భావించాల్సిందే. ఎందుకంటే పూర్తిగా ఏజెన్సీ ప్రాంతం అందులో వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నా ఈ మాత్రం లెక్క చేయకుండా ఇక్కడ సిబ్బంది కోసం నిర్మించిన ఇళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేశారు. శనివారం ఈయన తో పాటు సీసీఎఫ్, భీమ్లా నాయక్, డీఎఫ్ఓ కిష్టా గౌడ్ లు కూడా హాజరయ్యారు. అశ్వాపురం మండల పరిధిలో పూర్తి ఏజెన్సీ పరిధిలో ఉన్నా... ఏజెన్సీ గ్రామాలైన మనుబోతులపాడు, రేగులగండు, వేములూరు బీట్లు పరిధిలో సుమారు 120 హెక్టార్లను 2024-25 అటవీ శాఖ ఆర్థిక సంవత్సరంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్లాంటేషన్ ని ఆమె స్వయంగా పరిశీలించారు. వర్షా భావ పరిస్థితుల్లో ఉన్నప్పటికీ ఈ ప్రాంతంలో సరైన రహదారులు లేక వాహనాలు నడపటానికి వీలు లేకుండా పోయింది. కనీసం రెండు వాగులను దాటి వెళ్లాల్సిన పరిస్థితుల్లో ఒక ప్రక్కన నీరు ప్రవహిస్తున్న ఆమె ఈ ప్రాంతాన్ని సందర్శించి మరీ వివరాలు అడిగి తెలుసుకోవడం అక్కడి వారిని ఆశ్చర్యపర్చారు. మారుమూల ప్రాంతంలో అడవులను కాపాడటం మామూలు విషయం కాదని పిసిసిఎఫ్ స్వర్ణ అన్నారు. సరైనా రహదారులు లేని దట్టమైన అడవి ప్రాంతంలో మరో పక్కన ఫోన్ సిగ్నల్స్ లేని మారుమూల ఏజెన్సీ గ్రామాలలో ప్రవేశించి వలస గుత్తి కోయలు ఆక్రమించుకున్న సుమారు 220 హెక్టర్ల భూములను స్వాధీనం చేసుకుని,ఈ ఆర్థిక సంవత్సరంలో 120 యాక్టర్ల ప్లాంటింగ్ ను ఏర్పాటు చేయడం చెప్పుకోదగ్గ విషయమన్నారు. ఈ నేపథ్యంలో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్లలో గొత్తి కోయ సెక్షన్ ఆఫీసర్ పై కత్తితో దాడి చేసిన సన్నివేశాన్ని చూసి నివ్వెరపోయారు. వేములూరు నివాస గృహాల ప్రారంభోత్సవానికి హాజరైన పీసీసీఎఫ్ స్వర్ణ ఆ ప్రాంతంలో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ని ఎఫ్ డీఓ ముహమ్మద్ సయ్యద్ ముక్సుద్ వివరించారు. ఆ ఫోటో స్టాల్లో సెక్షన్ ఆఫీసర్ నాగరాజుపై మహిళ కత్తితో దాడి చేయటాన్ని చూసి ఈ విషయాన్ని ఎలా జరిగిందని అడిగి తెలుసుకున్నారు. అటవీ భూములు అన్యక్రాంతమైతే సహించకండని అటవీ అధికారులను పీసీసీఎఫ్ ఆదేశించారు. రేంజ్ పరిధిలో అన్యాక్రాంతమైన అటవీ భూములను స్వాధీనం చేసుకొ వాంటింగ్ నిర్వహించిన, ఎఫ్ఆర్ఓ, ఎఫ్ఎస్ ఓ నాగరాజు, సిబ్బందిని ప్రశంసించారు. కానీ ఇకమీదట అంగుళం భూమి కూడా ఆక్రమణ గురి కావద్దని, ఎవరైనా లాంటి చర్యలకు పాల్పడితే శాఖ పరంగా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బయ్యారం రేంజ్ ఆఫీసర్, సబ్ డివిజన్ పరిధిలో డిఆర్ఓలు, ఎఫ్ఎస్ఓఎఫ్బిఓ లు పాల్గొన్నారు.

# సింగరేణి గ్రామంలో ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన డీఏవో

**-నానో తో తక్కువ ఖర్చు అధిక ఫలసాయం**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి సెప్టెంబర్ 6)సింగరేణి మండలంలోని ఎరువులు, పురుగుమందుల దుకాణాలను జిల్లా వ్యవసాయ అధికారి దనసరి పుల్లయ్య శనివారం తనిఖీ చేశారు. ఎరువుల గోడౌన్ లలో ఉన్న ఎరువుల నిల్వలు, సేల్ రిజిస్టర్స్ ను పరిశీలించారు. సొసైటీలో యూరియా స్టాక్‌ను పరిశీలించారు. కోమట్లగూడెం సెల్ పాయింట్‌కు యూరియా అందిస్తామన్నారు. ఈసందర్భంగా రైతులతో డీఏవో మాట్లాడారు. నానో యూరియా పై అవగాహన కల్పించారు. నానో యూరియా తక్కువ ఖర్చు అధిక ఫలసాయం వస్తుందన్నారు. యూరియా బదులు నానో యూరియా వాడకం చేయాలని సూచించారు.నానో టెక్నాలజీ తో నత్రజని వృధ్ధాకాకుండా ఆకు ద్వారా మొక్కకాండం వరకు చేరుతుందన్నారు. నానో యారియా లిక్విడ్‌తో పురుగు మందు



కలుపుకోని పిచికారి చేసుకోవచ్చన్నారు. రైతులు ఆలోచన మారాలని నానో యూరియా పై ఉన్న అపోహలు తొలగించుకోవాలని కోరారు. రైతులకు అవసరాలకు తగినట్లు ఎరువుల సరఫరా జరుగుతున్నట్లు తెలిపారు.డీఏవో వెంట ఏఈవో బీ.నరేష్ తదితరులు ఉన్నారు.

## రాళ్లబంధం వాగు ను పట్టించుకోండి

**-సీపీఐ పాలేరు డివిజన్ నాయకులు పాల్తీయ**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



మండలం లోని చెరువుమాధారం- మంగాపురంతండా గ్రామాల మధ్య ఉన్న రాళ్ల బంధం వాగు ను పట్టించుకోవాలని సీపీఐ పాలేరు డివిజన్ నాయకులు పాల్తీయ శ్రీనివాసరావు డిమాండ్ చేశారు.శనివారం రాళ్ల బంధం వాగు ను పార్టీ ప్రతినిధులు సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ...వర్షాకాలం వస్తే రాళ్లబంధం వాగు పొంగి చప్టా తెగిపోతుందని అన్నారు.దీని వలన చెరువుమాధారం, మంగాపురం,వల్లభి, రాయగూడెం తదితర గ్రామాలకు రాకపోకలు నిలిచిపోతున్నాయని అన్నారు.నిత్యం రాకపోకలు సాగించే రైతులు తీవ్ర అవస్థలు పడుతున్నారని అన్నారు. 2023 లో అప్పటి ప్రభుత్వం 25 లక్షలతో పనులు చేపట్టేందుకు శంఖుస్థాపన చేసి చేతులు దులుపుకున్నారని అన్నారు.వాగు ఇబ్బందులు లేకుండా శాశ్వత పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో ఆందోళన తీవ్రతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు భూక్య రాములు, గులోతు వెంకటేశ్వర్లు,పగిడిపత్తి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## కుక్కల దాడిలో లేగదూడి మృతి



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండలం లోని చెరువుమాధారంలో కుక్కల దాడిలో లేగ దూడ మృతి చెందింది. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.మండలం లోని చెరువుమాధారం గ్రామానికి చెందిన తెల్లగొర్ల అనిల్ అనే రైతు కు చెందిన లేగ దూడ ను శనివారం కుక్కల దాడి చేసి చంపేశాయి.అప్పుడే పుట్టిన లేగ దూడ ను పశువుల కొట్టంలో ఫడుకోబెట్టాడు. ఒక్కసారిగా కుక్కల గుంపు వచ్చి లేగదూడ ను ఈడ్చుకూంటు తీసుకెళ్లాయి...గుంపు అంతా కలిసి చంపేశాయి. అంతే కాకుండా మరి కొన్ని పశువులను పరుగులు తీయించాయని స్థానికులు పేర్కోన్నారు.తక్షణమే అధికారులు స్పందించి కుక్కల బెడదను నివారించాల్సిన అవసరం ఉందని పలువురు కోరారు.

## అంగరంగ వైభవంగా నిమజ్జన వేడుకలు



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండల పరిధి లోని వివిధ గ్రామాలలో శనివారం వినాయక విగ్రహాల నిమజ్జన కార్యక్రమం అంగరంగం వైభవంగా జరిగింది. మండలం లోని ముజ్జుగూడెం, చెరువుమాధారం, రాజేశ్వరపురం, మంగ్రాజుపల్లి తదితర గ్రామాలలో చెరువులలో నిమజ్జన కార్యక్రమం ను నిర్వహించారు.అదే విధంగా పైనంపల్లి, రామచంద్రాపురం చెన్నారం తదితర గ్రామాల భక్తులు పాలేరు ఏటిలో నిమజ్జనం చేశారు.గణేష్ ఉత్సవ కమిటీ ప్రతినిధులు ఆటా, పాటలతో నృత్యాలు చేస్తూ...కోలాటం,డప్పు వాయిద్యాలతో సంబురంగా నిమజ్జన వేడుకలు నిర్వహించారు. నిమజ్జన వేడుకల సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

## ఆర్థిక లావాదేవీల విషయమై వ్యక్తి ఆత్మహత్య

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి సెప్టెంబర్6) స్నేహితుల మధ్య ఆర్థిక లావాదేవీల విషయమే విభేదాలు వచ్చి మనస్థాపం చెందిన గడిపర్తి శ్రీనివాస్(53) అనే వ్యక్తి పురుగుమందు త్రాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన ఇల్లందు,కారేపల్లి మండలాలలో సంచలనం సృష్టించింది. దీనికి సంబంధించి మృతి భార్య గడిపర్తి రమ పిర్యాదు ప్రకారం.. కారేపల్లి మండలం మొట్లగూడెంకు చెందిన గడిపర్తి శ్రీనివాస్ రియల్ ఎస్టేట్, కాంట్రాక్ట్ పనులు నిర్వహిస్తున్నారు. ఇల్లందు కు చెందిన మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు కు మధ్య రియల్ ఎస్టేట్, వ్యక్తిగత ఆర్థిక లావాదేవీల ఉన్నాయి. కొంత కాలంగా ఇద్దరి మధ్య ఆర్థిక లావాదేవీల విషయమే వివాదం నడుస్తుంది.రూ.1.50 కోట్లు రావాలని గడిపర్తి శ్రీనివాసరావు తెల్పుతుండటో ఈ విషయమై శుక్రవారం ఖమ్మంలో బంధువుల సమక్షంలో పంచాయతీ నిర్వహించారు. ఆర్థిక మోస పోవటంతోపాటు పంచాయతీ లో దమ్మాలపాటి ప్రసాద్ అనే వ్యక్తి వ్యక్తిగతం దూషించటంతో మనస్థాపంతో శ్రీనివాసరావు స్వంత గ్రామంలో మొట్లగూడెంలోని తన చేను వద్దకు కారులో చేరుకోని పురుగుమందు సేవించి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దీనికి సంబంధించి భార్య గడిపర్తి రమ పిర్యాదు మేరకు కారేపల్లి ఎస్సై బైరు గోపి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## గణేష్ నవరాత్రుల వేడుకల్లో విఘ్నేశ్వరుని దర్శించుకున్న

**:-జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్**

**వైరా సూర్య ఆర్సిః**



వైరా మున్సిపాలిటీ 13 వ వార్డు శ్రీ సాయి గణేష్ ఉత్సవ కమిటీల సత్రం బజార్ వైరా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ నవరాత్రి వేడుకల్లో భాగంగా గురువారం మహా అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ గహాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పొదిల హరినాథ్, బోళ్ళ గంగారావు, పమ్మి అశోక్, డాక్టర్ కాపా మురళి కృష్ణ, ముళ్ళపాటి సీతారాములు, సయ్యద్ అన్వర్, పల్లపు కొండలు, ఐవీ నాగేశ్వరరావు, వీరంశెట్టి సీతారాములు, పువ్వాళ్ళ రాము, రాచకొండ సాయి, బాదారు నాగరాజు, మరియు శ్రీ సాయి గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రధానోపాధ్యాయుడిగా "దామాల"

**బోనకల్, సెప్టెంబర్ 5 సూర్య (మేజర్ న్యూస్):**



మండలంలో రావినూతల ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా విధులు నిర్వర్తిస్తున్న దామాల పుల్లయ్య ఉత్తమ ప్రధానోపాధ్యాయులుగా ఎంపికయ్యారు. ఎం ఎల్ సి శ్రీపాల్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్లు పి శ్రీనివాస రెడ్డి, పి శ్రీజ ల చేతుల మీదుగా శనివారం కలెక్టర్ కార్యాలయంలో మెమెంటో, ప్రశంసా పత్రాలను అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025 ఎస్ ఎస్ సి ఫలితాలలో రావినూతల పాఠశాల నుండి మండల ప్రథమ స్థానం సాధించినందుకు గాను ఈ పురస్కారం లభించింది. విధుల పట్ల నిబద్ధతతో విద్యారంగ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న దామాల పుల్లయ్యకు ఈ విశిష్ట గౌరవం లభించడం అభినందనీయమని పలువురు విద్యావేత్తలు, అధికారులు ఆయనకు ప్రశంసలు తెలిపారు.

## తొలగించిన విద్యుత్ లైన్ల ను పునరుద్ధరించాలి



**బోనకల్ సెప్టెంబర్ 5, సూర్య (మేజర్ న్యూస్):**

మండలంలోని గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనుల్లో భాగంగా తొలగించిన విద్యుత్ లైన్లను తక్షణమే పునరుద్ధరించాలని కోరుతూ అఖిలపక్ష నాయకులు శనివారం బ్రాహ్మణపల్లి సమీపంలో మధిర క్రాస్ రోడ్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. విద్యుత్ లైన్లను తొలగించడం వలన రైతుల వ్యవసాయ మోటార్లకు విద్యుత్ సరఫరా లేక నీటి ఎద్దడి ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్తు లైన్ల పునరుద్ధరణ చేయాలని పలుమార్లు అధికారులు దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేదన్నారు. ఇప్పటికైనా ఈ విషయంపై దృష్టి సారించి తక్షణమే పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు యంగల ఆనందరావు, కొంగర జగన్మోహన్, గాదె నర్సోత్తమ రెడ్డి, సాదినేని సురేష్, వంగాల రామకృష్ణ, పెద్దప్రోలు సైదులు మదుపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఫోర్త్ ఎస్టేట్ గా పిలువ బడుతున్న మీడియా ద్వారా...




**- ప్రభుత్వం చొరవతోనే సమస్యలు పరిష్కారం..**
**-జర్నలిస్టులకు ఘన సత్కారం, -ఆర్.పి.వి. ఆల్ ఇండియా ముస్లిం మైనారిటీ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో..**

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**

ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా వ్యవహరిస్తున్న జర్నలిస్టులు సేవలు ప్రశంసనీయమని రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆల్ ఇండియా ముస్లిం మైనార్టీ మహిళా సమాఖ్య నాయకురాళ్లు అన్నారు.రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆల్ ఇండియా ముస్లిం మైనారిటీ సంస్థ కార్యాలయంలో శనివారం జర్నలిస్ట్ డే ను పురస్కరించుకుని రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆల్ ఇండియా ముస్లిం మైనార్టీల మహిళలు. ఖమ్మం పట్టణంలోని 60 డివిజన్లో నుండి రాజ్యాంగ పరిరక్షణ వేదిక కార్యాలయంలో సినియర్ జర్నలిస్టులు జానిపాషా, చక్రవర్తి లను శాలువాలతో వారు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మహిళా నాయకురాళ్ళు మాట్లాడుతూ.. ఫోర్త్ ఎస్టేట్ గా పిలవబడుతున్న మీడియా.. ముస్లిం మైనార్టీల సమస్యలను ప్రభుత్వ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లడం ద్వారానే తమ సమస్యల పరిష్కారానికి వేదికగా మారుతుందని వారన్నారు, ఎండనక వాననక నిత్యం శ్రమిస్తున్న జర్నలిస్టు సోదరులకు రాజ్యాంగ పరిరక్షణ వేదిక తమ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో సత్కరించుకోవడం తమ బాధ్యతగా భావిస్తున్నామని వారన్నారు. రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో పలు సమస్యలను జర్నలిస్టులు ప్రభుత్వ%శీ% దృష్టికి తీసుకెళ్లడం ద్వారానే ప్రాబ్లమ్స్ సాల్వ్ అవుతున్నాయని వారన్నారు అందుకు తాము ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నామన్నారు. .

ఈకార్యక్రమంలో ఖమ్మం పట్టణంలోని అన్ని డివిజన్ లోని మహిళలు మహిళలు రాజ్యాంగ పరిరక్షణ వేదిక కార్యాలయంలో ఘన సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో అనిఫా, నస్రీన్, నజ్రిన్, అస్మా, రమిజున్నీసా, ముంతాజ్, షాహీన్, రఫీయా, అంజుమ్, మెహారాజ్, అనిస్ ఫాతిమా, రాజ్యాంగ పరిరక్షణ వేదిక నేలకొండపల్లి మండల అధ్యక్షుడు సుభాని, పాలేరు నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ నజీరుద్దీన్, సారధినగర్ కమిటీ అధ్యక్షులు గౌస్, ఖమ్మం టుటౌన్ ప్రా%శీ%త బాధ్యులు అల్లాబఖష్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ అలసత్వం మూలంగా యూరియా కొరత

**-యూరియా కోసం క్యూ లైన్ లో నిలబడే రైతులను తాగుబోతులు పనికి -మాలిన వాళ్ళు అని సంబోధించిన అధికారులు పై చర్యలు తీసుకోవాలి**
**-రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు**
**-ఘనంగా సిపిఎం నేత అమరజీవి గరిడేపల్లి వెంకటేశ్వరరావు 20 వర్ధంతి**

**సూర్య ( మేజర్ న్యూస్ వైరా టౌన్)**



కేంద్ర ప్రభుత్వం సకాలంలో రాష్ట్రాలకు అవసరమైన యూరియా సరఫరా చేయకపోవడంతో దేశవ్యాప్తంగా రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. వైరా మండలం విప్పలమడక గ్రామంలో వ్యవసాయ కార్మికు ఉద్యమ నిర్మాత సిపిఎం నేత అమరజీవి గరిడేపల్లి వెంకటేశ్వరరావు 20 వర్ధంతి ఘనంగా నిర్వహించారు రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాజీ సర్పంచులు పారుపల్లి కృష్ణారావు తుమ్మల జాన్ పాపయ్య కుటుంబ సభ్యులు వేసి ఘనంగా నివాళులర్పించారు, గరిడేపల్లి స్మాల్ క స్థూపం వద్ద స్మారక స్థూపం వద్ద సిపిఎం జెండాను సీనియర్ నాయకులు పారుపల్లి కృష్ణారావు ఎగరవేశారు ఈ సందర్భంగా శాఖ కార్యదర్శి గరిడేపల్లి సుబ్బారావు అధ్యక్ష తన జరిగిన సభలో తెలంగాణ రైతు సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మండల కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు మాట్లాడుతూ గరిడేపల్లి వెంకటేశ్వరరావు రెక్కల కష్టం పై బ్రతికే కష్టజీవులు హక్కుల కోసం ఉద్యమం నిర్మాణం చేసిన యోధుడని అన్నారు. ప్రజా ప్రతినిధిగా గ్రామ అభివృద్ధిలో ఎనలేని కృషి చేసిన ఆదర్శ జీవని కొనియాడారు. ప్రస్తుత ప్రపంచంలో పరిస్థితులు శరవేగంగా మార్పు చెందుతున్నాయని ఆ మార్పుల ప్రభావంతో అమెరికా ఆర్థిక ప్రయో జనాల కోసం భారతదేశ వ్యవసాయాన్ని దెబ్బతీసే కుట్ర చేస్తుందని అమెరికా వ్యవసాయ ఉత్పత్తులు భారతదేశంలోకి రాకుండా కేంద్ర ప్రభుత్వం తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు విదేశీ పత్తి దిగుమతి సుంకం పూర్తిగా తొలగించడం మూలంగా 60 లక్షల మంది భారతదేశంలో పత్తి రైతులకు నష్టం జరిగే అవకాశం ఉందని పత్తి దిగుమతి సుంకాలు తిరిగి పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేశారు దేశవ్యాప్తంగా రైతులు యూరియా కొరత ఎదుర్కొంటున్నారని తెలంగాణ రాష్ట్రంలో ఉన్న రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ తో పాటు వర్షాల్లో ఉన్న ఎరువుల ఫ్యాక్టరీని కేంద్ర ప్రభుత్వం షట్ డౌన్ చేయటం తోపాటు విదేశాల నుంచి యూరియా దిగుమతి సకాలంలో చేయకపోవడంతో దేశంలో రుతుపవనాలు ఆశాజనకంగా వర్షాలు రావటంతో యూరియా అధికంగా వినియోగించే వరి విస్తరణం390 లక్షల హెక్టార్ల నుంచి 430 లక్షల హెక్టార్లకు మొక్కజొన్న విస్తీర్ణం 10 లక్షల అక్టార్లకు చేరుకుందని ఈ రెండు పంటల విస్తీర్ణం గతం కంటే 50 లక్షల హెక్టర్లు విస్తీర్ణం పెరగటంతో పెద్ద ఎత్తున రైతులు ఏరియా కోసం ఆందోళన బాట పట్టారని ఇప్పటికైనా ప్రభుత్వం కొరతను సరిదిద్ది రైతులకు అవసరమైన యూరియా అందించకపోతే దిగుబడిపై దాని ప్రభావం చూపి రైతులు ఆర్థికంగా నష్టపోయి ఆత్మహత్యలు పెరిగే అవకాశం ఉందని అన్నారు ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమంలో ప్రజల భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో గరిడేపల్లి సతీమణి దుర్గమ్మ కుమారుడు శ్రీనివాసరావు కుటుంబ సభ్యులతో పాటు సిపిఎం మండల కమిటీ సభ్యులు తుమ్మ సుధాకర్ ఎస్కే మజీద్ ద్రోణాదుల నాగేశ్వరరావు బాణాల వెంకటరావమ్మ , ఎస్ కే జాని మియా, నల్లమల కోటేశ్వరరావు, చింత నిప్పు చంద్రరావు బాణాల కృష్ణమాచారి రుద్రాక్షల వెంకటయ్య పుల్లయ్య గరిడేపల్లి పుల్లారావు రామారావు, వెంకటస్వామి గరిడేపల్లి సత్యం తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీ ఉపాధ్యాయులకు ఉత్తమ అవార్డులు



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి సెప్టెంబర్ 6) మండల కేంద్రంలోని కస్తూర్భా గాంధీ విద్యాలయ ఉపాధ్యా యులకు నల్గురు ఉపాధ్యాయు లకు ఉత్తమ అవార్డులు అంద ుకున్నారు. శనివారం ఖమ్మంలో కలెక్టరేట్‌లో కస్తూర్భాగాంధీ విద్యాలయాల ప్రతిభ ఆవార్డుల ప్రధానోత్సవం జరిగింది. ఈ వేడుకలో నూరుశాతం ఫలితాలు సాధించిన కారేపల్లి కేజీబీవి స్పెషల్ ఆఫీసర్ జీ.ఝూన్సీసౌజన్య, ఉత్తమ ఉపాధ్యాయులుగా కే.కవిత, జీ.విజ యమమత, ఎం.విజయక్ష్మి లను అడిషనల్ కలెక్టర్ డాక్టర్ శ్రీజ శాలువతో సన్మానించి ప్రశంస పత్రాలను అందజేశారు.

# ఎంపీటీసీ ముసాయిదా విడుదల



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండలం లోని మండల ప్రాదేశిక నియోజకవర్గాల ముసాయిదా జాబితా ను శనివారం అధికారులు విడుదల చేశారు. మండలం లోని 18 ఎంపీటీసీ లకు సంబంధించిన ముసాయిదాను ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటర్ల జాబితా,మరియు పోలింగ్ కేంద్రాలను విడుదల చేశారు.18 ఎంపీటీసీ లకు సంబంధించిన ఓటర్ల జాబితా పోలింగ్ కేంద్రాల ముసాయిదా ను 32 గ్రామ పంచాయతీ కార్యాలయాలలో ప్రకటించారు.వీటి పై అభ్యంతరాలు ఉంటే ఈనెల 8 వరకు స్వీకరిస్తారు.9 వ తేదిన అభ్యంతరాల ను పరిశీలిస్తారు.10 వ తేదిన పోలింగ్ కేంద్రాలు,ఓటర్ల తుది జాబితా ను విడుదల చేయనున్నారు.ఎంపీటీసీ ముసాయిదా జాబితాల ను ఎంపీడీఓ యం.యర్రయ్య, మండల పంచాయతీ అధికారి శివ లు పర్యవేక్షించారు.

# ఈనెల 8న విహెచ్పిఎస్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి

**-హక్కుల సాధన కొరకు కలెక్టరేట్ ముట్టడి విజయవంతం చేయండి**
**-ఎం ఎస్ టి జిల్లా నాయకుడు వడ్లమూడి వెంకటేశ్వర్లు మాదిగ, -ఖమ్మం ఖానాపురం హవేలీ**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



పట్టణంలోని ఖానాపురం హవేలి, యుపిఎస్ కాలనీ లో జరిగిన విహెచ్ఎస్, వృద్ధులు,వితంతువులు, ఆధ్వర్యంలో ఈనెల 8న కలెక్టరేట్ ముట్టడి విజయవంతం చేయాలని విహెచ్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాయకుడు గుడిబండ్ల సురేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైనఎంఎస్పి జిల్లా నాయకుడు వడ్లమూడి వెంకటేశ్వర్లు మాదిగ మాట్లాడుతూ...హక్కుల సాధన కొరకు వికలాంగులు,వృద్ధులు, వితంతువులు కలెక్టరేట్ ముట్టడి విజయవంతం కోరారు. వికలాంగులు,వృద్ధులు,వితంతువులు పెన్షన్ దారుల హక్కులు సాధించేవరకు మహా జననేత మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో పోరాటాలు జరుగుతాయని అన్నారు.ఈనెల 8న కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో విహెచ్పిఎస్ నాయకులు గొడుగు రామకృష్ణ,ఎస్.కె పీర్ సాయిబు,నార బోయిన సైదులు,గొడుగు రమేష్,మెట్ల సుభద్ర,తూమెట్ల ధనలక్ష్మి, మంగమ్మ,తేజ తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మ ఒడికి గణనాథుడు

## -వేలంపాటలో రు.18,016 లడ్డును దక్కించుకున్న ఇందుర్తి ఉదయశ్రీ,మధుసూదన్ రెడ్డి దంపతులు.

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**
తిరుమలయపాలెం మండలంలోని కాకరవాయి గ్రామంలో గణపతి దేవుడి నిమజ్జనం శుక్రవారం వైభవంగా నిర్వ హించారు. 9 రోజులపాటు పూజలందుకున్న విగ్రహాలను నిమజ్జ నానికి తరలించారు. ముందుగా గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అనంతరం పలుచోట్ల లడ్డు వేలంపాట నిర్వహించారు.. గణపతి నిమర్జనం సందర్భంగా..లడ్డు వేలం పాటలో వేద పండితులు నవిలే సురేష్ శర్మ ఆధ్వర్యంలో సుమారు పదిమందికి పైగా వేలంపాటలో పాల్గొనగా కుమ్మరి బజార్లో నిర్వహించిన గణపతి దేవుడు వద్ద ఇందుర్తి ఉదయశ్రీ,మధుసూదన్ రెడ్డి దంపతులు రు.18016 లకు లడ్డును దక్కించుకున్నారు..అనంతరం వీధుల్లో మేళ తాళాలు, డప్పుశబ్దాల మధ్య వినాయ కుడిని ఊరేగించారు. విగ్రహాల ముందు చిన్నపిల్లలు, యువ కులు సంతోషాలతో డ్యాన్స చేశారు. అనంతరం వినాయకుడిని స్థానిక



చెరువులలో నిమజ్జనం చేసి గంగమ్మ ఒడికి సాగనంపారు..ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## చిమ్మపుడి గ్రామంలో ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు ముగింపు

**-కోలహాలంగా కోలాట ప్రదర్శన**
**-అంగరంగ వైభవంగా గణేష్ నిమజ్జనం కార్యక్రమం**



**రఘునాథపాలెం సూర్య న్యూస్**
ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం చిమ్మపూడి గ్రామములో ఖమ్మం జిల్లా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు వైస్ ప్రెసిడెంట్ గుత్తా వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో భక్తులు కోలాహాలంగా కోలాట బృందంతో డీజే లతో ఘనంగా గణేష్ నవరాత్రులు నిమజ్జన కార్యక్రమం విజయవంతం ఈ కార్యక్రమంలో రఘునాథపాలెం మండలం బిజెపి అధ్యక్షులు గుత్తా వంశీ, మాజీ వైస్ ఎంపీపీ గుత్తా రవి, గ్రామ వార్డ్ మెంబర్ గుండ్ల ముత్తయ్య భక్తులు మహిళలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొని గణేష్ నిమజ్జనం కార్యక్రమం విజయవంతం చేశారు

## పిండిప్రోలు లో ఘనంగా ఓం శ్రీ సాయి వినాయకుడి నిమజ్జన ఉత్సవ సంబరాలు

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**



తొమ్మిది రోజులు పాటు శ్రీ విఘ్నేశ్వరునికి విశిష్ట పూజలు అందించడం స్వామి వారికి వివిధ రకాల ద్రవ్యాలతో వివిధ రకాల పూజలను వేద బ్రాహ్మణుల సమక్షంలో ఏర్పాటు చేయడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామని స్వామివారి పూజలు ఎన్నో లాభాలు కల్పిస్తాయని పిండిప్రోలు ఓం శ్రీ సాయి గణేష్ నిర్వాహకులు అన్నారు పిండిప్రోలు బీసీ కాలనీలో ఏర్పాటుచేసిన మండపం వద్ద వారు మాట్లాడుతూ విఘ్న లకు అధిపతి అయిన ఆ గణనాధుని కొలచడం ద్వారా మన జీవితంలో ఎదురైనటువంటి సమస్యలతో పాటు విజయానికి చాలా సులభంగా తొలగించవచ్చని వారు చెప్పారు నిమజ్జనం సందర్భంగా యువతీ యువకులు విద్యార్థులు చేసిన గణేష్ మహరాజ్ కి జై గణపతి బప్పా మోరియా జై జై గణేశా బై బై గణేశా నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి ఈ కార్యక్రమంలో కట్టోజు బ్రహ్మాచారి వడ్లమూడి వినయ్ కొత్త శ్రీనివాస్ కాంపాటి రవీందర్ చామకూరి వెంకట్ కట్టోజు మోహనా చారి పగిడి పాల రాధాకృష్ణ కట్టొజు వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్ ఫీల్డ్ హైవే పనులు పరిశీలించిన మంత్రి తుమ్మల



**సూర్య ప్రతినిధి ఖమ్మం**



దంసలాపురం వద్ద జాతీయ రహదారీ ఎంట్రీ ఎగ్జిట్ పనులు పురోగతి పరిశీలనమున్నేరు బ్రిడ్జి పనులు శనివారం పరిశీలన మంత్రి తుమ్మల కామెంట్స్...ఖమ్మం టూ దేవరపల్లి నేషనల్ హైవే గేమ్ చేంజర్ గా మారనుంది.ఉత్తర దక్షిణ భారతాన్ని కలుపుతూ కనెక్టింగ్ హైవే గా ఖమ్మానికే కాదు తెలంగాణ కు గేమ్ చేంజర్ గా మారుతుందిఖమ్మం నుంచి రాజమండ్రి గంటన్నర సమయంలో ప్రయాణం చేయెచ్చుసూర్యాపేట నుంచి విజయవాడ వెళ్లకుండా ఖమ్మం మీదుగా వైజాగ్ గోదావరి జిల్లాల వారు ఒడిషా వెళ్ళేవారు ప్రయాణం 150 కిలో మీటర్లు తగ్గుతుందిఖమ్మం నగరం దంసలాపురం ఎగ్జిట్ ముందే ప్లాన్ లో లేనందున పనులు ఆలస్యంఎగ్జిట్ పనులు తో పాటు మున్నేరు బ్రిడ్జి రైల్వే పై ఓవర్ నిర్మాణ పనులు నవంబర్ నాటికి పూర్తవుతాయి కొత్త ఏడాదిలో నేషనల్ హైవే పై ప్రయాణాలు సాగుతాయి ఖమ్మం నుంచి కల్లూరు వరకు వ్యవసాయ పనులకు ఇబ్బందులు లేకుండా సర్వీస్ రోడ్లు ఏర్పాటు చేయాలని హైవే అధికారులకు ఆదేశాలు 3500 కోట్లతో నేషనల్ హైవే పనులు సాగుతున్నాయిఖమ్మం టూ దేవరపల్లి నేషనల్ హైవే ఖమ్మం జిల్లా కు వరంగా మారనుంది.

## రైతు సంఘం రాష్ట్ర నాయకులు నల్లమలను పరామర్శించిన మంత్రి తుమ్మల

**ఖమ్మం సూర్య ప్రతినిధి**



శనివారం నాడు 3 వ డివిజన్ జయనగర్ కాలనీలో ఇటీవల అనారోగ్యానికి గురైన రైతు సంఘం రాష్ట్ర నాయకులు నల్లమల్ల వెంకటేశ్వరావు ని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పరామర్శించారు వారితో ముఖ్య నాయకులు ఉన్నారు...

## గణ వీడ్కోలు

**- ఏదులాపురం మున్సిపాలిటీ మున్నేరు లో అంబరాన్నంటిన నిమజ్జన వేడుకలు, -కనులపండువగా వినాయకుడి శోభాయాత్రలు-దద్దరిల్లిన డీజేలు.. డ్యాన్స్‌లతో యువత హోరు**

**ఏదులాపురం మున్సిపాలిటీ సూర్య మేజర్ న్యూస్ :**





ఏదులాపురం మున్సిపాలిటీ లో 9 రోజులుగా పూజలందుకున్న గణనాథులకు ఘన వీడ్కోలు పలికారు. తెల్లవార్లు శోభాయాత్రలు కనులపండవగా నిర్వహించి మున్నేరు చెంతకు గణనాథులను చేర్చారు. ఈ సందర్భంగా డీజేల మోతలు దద్దరిల్లగా.. యువత, చిన్నారులు డ్యాన్స్‌లు హోరెత్తాయి.మహిళలు మంగళ హారతులు ఇచ్చి కోలాటాలు నృత్యాలు చేస్తూ బై.. బై.. గణేశా అంటూ వీడ్కోలు పలికారు.

## నాయుడు పేటలో నిమజ్జన మహోత్సవం ఘనంగా

**ఏదులాపురం మున్సిపాలిటీ సూర్య మేజర్ న్యూస్ :**



ఏదులాపురంమున్సిపాలిటీ : నాయుడు పేట మున్నేరు పరివాహక ప్రాంతంలో నిమజ్జన మహోత్సవం అం గరంగ వైభవంగా జరిగి ంది. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు ఏదులాపురం మున్సిపాలిటీ అధికారులు భారీ ఏర్పాట్లు చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రత్యేక పహారా ఏర్పాటు చేసి సాయంత్రం నుంచి అర్ధరాత్రి వరకు సజావుగా నిమజ్జన కార్యక్రమం కొనసాగింది. మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి స్వయంగా పర్యవేక్షణ చేయడంతో భక్తులు నిశ్చింతగా నిమజ్జనంలో పాల్గొన్నారు. ప్రతి మూలలో పోలీసు బందోబస్తు, లైటింగ్, తాగునీటి సదుపాయాలు, వైద్య శిబిరం వంటి ఏర్పాట్లు ఉండటంతో భక్తులు హర్షం వ్యక్తం చేశారు. “ఇంత చక్కగా ఏర్పాట్లు చేసినందుకు మాకు ఎటువంటి ఇబ్బంది కలగలేదు” అంటూ భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారు. నిమజ్జన ఘట్టం మొత్తం పండుగ వాతావరణంలో సాగింది.

## మండలంలో ఘనమైన పూజలు అందుకున్న బొజ్జ గణపయ్య

**- పలు గ్రామాల్లో వైభవంగా శోభాయాత్ర.**
**-గణనాథుని ఆశీస్సులు ప్రజల పై ఉండాలి**
**-ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు, -వైభవంగా గణేష్ శోభాయాత్ర**

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్.**




విజ్ఞానం,వినయం,సకల శుభాలకు ప్రతీకగా భక్తులు కొలిచే గణనా థుడి చల్లని ఆశీస్సులు ప్రజలందరి పై ఉండాలని వేద మంత్రోచ్ఛారణ నడుమ ప్రజలందరూ సుఖ సంతోషాలు, అష్టైశ్వర్యాలతో రైతులు సిరిసంపదలతో కళకళలాడాలని. తొమ్మిది రోజుల పాటు నిర్వహిం చిన గణేష్ ఉత్సవాలు ఆఖరి రోజున గణనాథుని నృత్య కోలాటం నడుమ ఊరేగింపు శోభాయాత్ర కోలాహలంగా జరిగింది.డిజే డాన్స్ లతో మహిళలు,యువకులు ఉత్సాహంగా శోభయాత్రలో పాల్గొన్నారు.తదుపరి గణనాథులను నిమజ్జనం చేసి గంగమ్మ ఒడికి చేర్చారు.బై బై వినాయకఅంటూ వీడ్కోలు పలికారు.

## జర్నలిస్ట్ డే సందర్భంగా సీనియర్ జర్నలిస్టులకు ఘన సన్మానం

ఖమ్మం సూర్య టౌన్ న్యూస్



శనివారం జర్నలిస్టు డే సందర్భంగా వాసవి వారోత్సవాల్లో భాగంగా ఆరవ రోజు జర్నలిస్ట్ డే సందర్భంగా వాసవి క్లబ్ ఖమ్మం అధ్యక్షులు పసుమర్తి రామ్మోహన్రావు ఆధ్వర్యంలో ఖమ్మం పట్టణంలో రాఘవ మహల్ రోడ్డు లోని గవర్నర్ కార్యాలయంలో జర్నలిస్టు డే సందర్భంగా శనివారం నాడు (15) మంది జర్నలిస్టుల కు వివిధ పత్రికలకు సంబంధించిన ఖమ్మం పట్టణంలోని ముఖ్యమైన సీనియర్ జర్నలిస్టుల అందరిని ఘనంగా సన్మానించడం జరిగింది వారికి శాలువా మెమొంటో స్వీట్ బాక్స్ అందించడం జరిగింది దానికి వారు స్పందించి వారి సేవలను గుర్తించి సన్మానం చేసినందుకు వాసవి క్లబ్ ఖమ్మం వారికి ఈ కార్యక్రమాన్ని రూపకల్పన చేసిన ఇంటర్నేషనల్ అధ్యక్షులు వారికి మరియు గవర్నర్ కి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీనియర్ జర్నలిస్ట్ లు మాట్లాడుతూ పాత్రికేయులకు సన్మానం చేయడం ద్వారా విలువలతో కూడిన జర్నలిజం ను ప్రోత్సహించడం అవుతుందని దీని ద్వారా ఇంకా ఉత్సాహంగా రాబోయే కాలంలో సమాజానికి సేవ చేసుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఖమ్మం ఉమ్మడి జిల్లా వాసవి క్లబ్స్ గవర్నర్ కొత్త వెంకటేశ్వరరావు మరియు క్యాబినెట్ కార్యదర్శి గోళ్ళ రాధాకృష్ణమూర్తి కోశాధికారి గుంటుపల్లి దివాకర్ గుప్తా మరియు ఖమ్మం వాసవి క్లబ్ సెక్రటరీ వేచ్చా కృష్ణమోహన్ కోశాధికారి పసుమర్తి శ్రీనివాసరావు . బచ్చు మురళీకృష్ణ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## వినాయకుని నిమజ్జన సందర్భంగా ఉచిత నీటి పంపిణీ

ఖమ్మం సూర్య టౌన్ న్యూస్



స్థానిక కాలవడ్డు సెంటర్లో వినాయకుని నిమజ్జనం సందర్భంగా గాయత్రి గ్రానైట్ అధినేత పార్లమెంట్ సభ్యుడు %వీూ% వద్దిరాజు రవిచంద్ర విజయలక్ష్మి మరియు తోట గోవిందమ్మ రామారావు కలిసి వినాయకుడు నిమర్జనం సందర్భంగా స్థానిక కాలవడిలో ఉచితంగా నీటి బాటిల్స్ ను మరియు నీటిని భక్తజనులకు సరఫరా చేయటం జరిగిందని ఈ సందర్భంగా తోట రామారావు గారు తెలియజేసినారు గత 20 సంవత్సరాల నుండి ఈ విధంగా చేస్తున్నామని వారు తెలియజేసినారు. అదే విధంగా ఈకారిక్రమానికి ముఖ్య అతిథులుగా టి సత్యనారాయణ ఏసీపీ టాస్ఫోర్స్ వచ్చి ఈ ఉచిత నీటి సరఫరా ని ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిమజ్జనాన్ని మతసామరస్యంతో జరుపుకోవాలని ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో ఈ నిమజ్జనాన్ని ఏ దురదృష్టవ సంఘటనలు జరక్కుండా పోలీసు వారికి సహకరించి ప్రశాంతంగా ఈ నిమజ్జనాన్ని జరుపుకోవాలని వారు తెలియజేసినారు ఈ కార్యక్రమంలో తోట రమేష్ ఎస్ కే బాబా తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.




### శ్రీ గాయత్రీ గణేష్ ఉత్సవ కమిటీ వారిచే

# పల్లకిలో ఊరేగింపుగా గణేష్ ని నిమర్జనం





ఖమ్మం (సూర్య బ్యూరో):
ఖమ్మం బ్రాహ్మణ బజార్ నందు గత 26 సంవత్సరాలుగా శ్రీ గాయత్రీ గణేష్ ఉత్సవ కమిటీ వారిచే గణపతి నవరాత్రి మహొూత్సవాలు నిర్వహించబడుతున్నది . వీటిలో ప్రత్యేకంగా ఒక



రోజు సూర్య నమస్కారములు , లక్ష్మీ గణపతి హొూమం , లక్ష బిల్వార్చన , సరస్వతీ పూజలు , సామూహిక కుంకుమార్చన , మహాలింగార్చన మొదలుగు కార్యక్రమాలు ప్రతిరోజూ నిర్వహిస్తూ సహస్రనామార్చనతోపాటుగా చతుర్వేద పారాయణం ఉపరిషత్తులు





రామాయణ భాగవత భారత భగవద్గీత పారాయణములు రోజు నిర్వహించడం జరుగుతుంది . సాంస్కృతిక కార్యక్రమాల్లో భగవంతునికి సంబంధించిన కీర్తనలతో సంగీతగా చేరి అలాగే హరికథ కళాకారులచే హరికథా కాలక్షేపం కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది . చివరి రోజు భగవంతుని నిమజ్జనం కోసం పల్లకి వాడి భక్తులు తమ చేతుల మీదుగా భగవంతుణ్ణి మోసుకుంటూ వెళ్లి నిమజ్జన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది . ఈ కార్యక్రమాల్లో రోజు ప్రతిరోజు వేద పండితులైన సొలసా దుర్గాప్రసాద్ శర్మ , చిట్టా ఆంజనేయ శర్మ ,



కంభంపాటి సాయి కృష్ణ శర్మ , కంభంపాటి చైతన్య శర్మ , అవధానుల శివకుమార్ శర్మ , మార్తి వీరభద్ర ప్రసాద్ శర్మ , మార్తి రామ్మూర్తి శర్మ మొదలగు పురోహిత పెద్దలు ప్రతిరోజు కూడా వేద పారాయణం నిర్వహించడం జరుగుతుంది . కమిటీలో యాతవాకిళ్ళ శ్రీనివాసరావు , ఉపాధ్యాయుల రాజేశ్వర శాస్త్రి , చిర్రావూరి దత్తు , సన్నిధానం వెంకటరమణ , శనగవరపు ప్రసాద్ , అవధానుల శ్రీనివాస్ , అవధానుల అనిల్ కుమార్ శర్మ మొదలు పెద్దలు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు .



## సాంకేతికత ఎంత అందుబాటులో ఉన్న

# తరగతి గదుల్లో టీచర్ల పాత్ర కీలకం....



-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
-విద్యార్థులకు విద్యా ప్రమాణాలు అందేలా కృషి
-టీచర్స్ డే సందర్భంగా కలెక్టరేట్ లో నిర్వహించిన గురుపూజోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్









ఖమ్మం (సూర్య బ్యూరో):
సాంకేతికత ఎంత అందుబాటులో ఉన్న తరగతి గదుల్లో టీచర్ల పాత్ర కీలకమని, ఒక టీచర్ కి, ఒక విద్యార్థి జీవితాన్ని పూర్తిగా మార్చే సామర్థ్యం ఉంటుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో టీచర్స్ డే సందర్భంగా శనివారం నిర్వహించిన గురుపూజోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పి. శ్రీపాల్ రెడ్డి, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు. స్వాగత నృత్యం అనంతరం జ్యోతి ప్రజ్వలన గావించి, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి కార్యక్రమం ప్రారంభించారు.



ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ కరోనా కారణంగా టీచర్ల యొక్క ప్రాముఖ్యత మనందరికీ మరోసారి తెలిసిందని, కోవిడ్ సమయంలో పాఠశాలలను మూసి వేసి కంప్యూటర్ ద్వారా బోధన చేశామని, దాని ఫలితంగా పిల్లల విద్యా ప్రమాణాలు సగానికి పైగా పడిపోయాయని కలెక్టర్ తెలిపారు. పిల్లలలో పడిపోయిన ప్రమాణాలు పెంచేందుకు అనేక కార్యక్రమాలను విద్యా శాఖ ద్వారా అమలు చేస్తున్నామని అన్నారు. టీచర్ లేకుండా కేవలం ఆన్ లైన్ వీడియో ద్వారా మనం పిల్లలకు మంచి విద్య అందించలేమని కలెక్టర్ స్పష్టం చేశారు. తరగతి గదులలో డిజిటల్ క్లాస్ రూమ్ అదనపు సౌకర్యం మాత్రమేనని, టీచర్లు మాత్రమే కేంద్రంగా తరగతి గదులు ఉండాలని కలెక్టర్ అన్నారు. పిల్లలకు మెరుగైన విద్య అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పన గతంతో పోలిస్తే చాలా మెరుగైందని అన్నారు. పిల్లలు చదవడం, రాయడం, అనర్గళంగా మాట్లాడటం నేర్పించడంలో కొంత వెనుకబడి ఉన్నామని అన్నారు. ఉపాధ్యాయులంతా కలిసి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో బోధనా పద్ధతులను ఇంప్రూవ్ చేయాలని కలెక్టర్ సూచించారు. ఉపాధ్యాయులకు ఉన్న సమస్యలను ప్రభుత్వం ఒక్కొక్కటిగా పరిష్కరిస్తుందని కలెక్టర్ తెలిపారు. ఎఫ్ఆర్ఎస్ హాజరు నమోదులో రాష్ట్రంలో ఖమ్మం జిల్లా మొదటి స్థానంలో ఉందని, ఇదే స్ఫూర్తితో ఖమ్మం జిల్లా విద్యాశాఖ మరిన్ని మెరుగైన మంచి ఫలితాలు సాధించాలని అన్నారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో ప్రతి ప్రాథమిక పాఠశాలలో ఎఫ్.ఎల్.ఎన్. కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేస్తూ కనీసం 80 శాతం విద్యార్థులకు కనీస విద్యా ప్రమాణాలు ఉండేలా చూడాలని కలెక్టర్ ఉపాధ్యాయులను కోరారు. పిల్లలపై ఉపాధ్యాయులు చూపించే ప్రభావం జీవిత కాలం గుర్తుంటుందని అన్నారు. తన చిన్నతనంలో ఇంగ్లీష్ టీచర్ చూపించిన చొరవ కారణంగా, తాను నేడు కలెక్టర్ స్థాయికి ఎదిగానని అన్నారు. సమాజంలో చాలామంది జీవితాల్లో వెలుగు నింపే అవకాశం ఉపాధ్యాయులకు లభించిందని, దీనిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పి. శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి నిర్వహించి దేశ రాష్ట్రపతి స్థాయికి సర్వేపల్లి రాధాకృష్ణ ఎదిగారని అన్నారు. రాష్ట్రపతి హోదా నిర్వహించిన తర్వాత గొప్ప ఉద్యోగం ఉపాధ్యాయ వృత్తి అని భావించి మహనీయులు అబ్దుల్ కలాం టీచర్ గా పని చేశారని అన్నారు. గత దశాబ్ద కాలంగా ఉపాధ్యాయులకు పదోన్నతులు లేకుండా చాలా ఇబ్బందులు పడ్డారని, ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఎన్ని ఇబ్బందులు ఉన్నా పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు మెరుగ్గా రాణించేలా కృషి చేశారని ఆయన అన్నారు. నేడు 200 మందికి పైగా ఉపాధ్యాయులకు అవార్డు అందించడం సంతోషంగా ఉందని, ఈ అవార్డు ఉపాధ్యాయులపై మరింత బాధ్యత పెంచుతుందని అన్నారు. లిఅదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ దేశ నిర్మాణం తరగతి గదిలోనే ఉంటుందని అన్నారు. కలెక్టర్, ఎమ్మెల్సీ, మంత్రి, రాష్ట్రపతి పిల్లలైనా ఉపాధ్యాయుల వద్ద విద్యాబుద్ధులు నేర్చుకోవాలని తెలిపారు. ప్రతి ఒక్కరి జీవితంలో బాగా ప్రభావితం చేసిన ఒక ఉపాధ్యాయులు ఉంటారని అన్నారు. విద్యార్థులలో ఆసక్తి రేకెత్తించే ఉపాధ్యాయుల ఫలితంగా ప్రపంచంలో గొప్ప మార్పులు వచ్చాయని తెలిపారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన టీచర్లను ఘనంగా సన్మానించి మెమెంటోలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ దీక్ష రైనా, మండల విద్యా శాఖ అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు

-జిల్లాను పర్యాటకంలో ఉన్నతంగా అభివృద్ధి చేయాలి
-రోప్ వే ఏర్పాటుతో ఖమ్మం ఖిల్లాకు పర్యాటక శోభ
-ఖమ్మం ఖిల్లా, జాఫర్ బావి లను క్షేత్ర స్థాయిలో సందర్శించి, రోప్ వే నిర్మాణ పనుల ప్రాంతాలను పరిశీలన చేసిన జిల్లా కలెక్టర్





ఖమ్మం (సూర్య బ్యూరో):
ఖమ్మం జిల్లాను పర్యాటక రంగంలో ఉన్నతంగా అభివృద్ధి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శనివారం ఖమ్మం ఖిల్లా రోప్ వే నిర్మాణ ప్రాంతం, జాఫర్ బావి మరింత సుందరీకరణ కోసం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో సందర్శించి, చేపట్టాల్సిన పర్యాటక పనులను గురించి పరిశీలన చేశారు. రోప్ వే నిర్మాణ సంస్థ కు పలు సూచనలు చేశారు. కావలసిన వనరులు ఏర్పాటు చేశామని పనులు త్వరితగతిన ప్రారంభించాలని టూరిజం శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.



ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, ఖమ్మం ఖిల్లా మంచి పర్యాటక ప్రదేశంగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. రూ. 29 కోట్ల వ్యయంతో చేపడుతున్న ఖమ్మం ఖిల్లా రోప్ వే నిర్మాణానికి చర్యలు వేగవంతం చేయాలని తెలిపారు. పర్యటకులు సురక్షితంగా ఆహ్లాదకర వాతావరణంలో ఖిల్లా పైకి వెళ్లి సందర్శించే విధంగా రోప్ వే ఏర్పాటు ఉండాలని అన్నారు. కలకత్తా కు చెందిన కన్వేయర్ అండ్ రోప్ వే సర్వీసెస్ ప్రయివేట్ లిమిటెడ్ నిర్మాణ పనులు చేయనున్నట్లు తెలిపారు. రోప్ వే నిర్మాణానికి స్థల సేకరణ పూర్తి చేసినట్లు, వారం రోజుల్లో పనులు ప్రారంభించాలని కలెక్టర్ అన్నారు. జాఫర్ బావి, ఖిల్లా అభివృద్ధితో ఖమ్మం పర్యాటక పాంతంగా మారుతుందని అన్నారు. ప్రతి కట్టడం పాత చరిత్ర ఆనవాలు పోలి ఉండేలా చూడాలన్నారు. ఉన్న స్థలంలో గ్రీనరీతో పాటు, ఎక్కడెక్కడ ఎటువంటి నిర్మాణం చేపట్టాలో మ్యాపు సిద్ధం చేయాలన్నారు. నిర్వహణ, పరిశుభ్రత, రక్షణ చర్యలకు ప్రణాళిక చేయాలన్నారు. సాయంత్రం ఆకర్షణీయమైన లైటింగ్ తో అభివృద్ధి చేస్తే ఎక్కువ మంది పర్యాటకులను ఆకర్షించవచ్చున్నారు.కలెక్టర్ పర్యటన సందర్భంగా ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, జిల్లా పర్యాటక అభివృద్ధి అధికారి సుమన్ చక్రవర్తి, నగరపాలక సంస్థ సహాయ కమీషనర్ అనిల్ కుమార్, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ సైదులు, అధికారులు, తదితరులు ఉన్నారు.